**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :119 | మంగళవారం, నవంబర్ 26, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2



## స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేయాలి

**రాష్ట్ర పరిస్థితులు సౌర విద్యుత్‌కు అనుకూలంప్రతి ఇల్లూ, కార్యాలయంలో సౌర విద్యుదుత్పత్తి**

**ఇంటిపై విద్యుత్ ఉత్పత్తి వల్ల అదనపు ఆదాయంపూర్తి సోలారే వినియోగించేలా 132 గ్రామాలు**

**కుప్పంలో వంద శాతం సౌర విద్యుత్తు పథకం అమలు.. ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్ష**

అమరావతి, నవంబరు 25 : రాష్ట్రం సౌర విద్యుదుత్పత్తి కేంద్రం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సోలరైజేషన్ కార్యక్రమంపై అధికారులకు పలు కీలక ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో ప్రతి ఇల్లూ.. ప్రతీ కార్యాలయంలో సౌరశక్తిని ఒడిసిపట్టాలన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి, వినియోగంలో స్వావలంభన సాధించే దిశగా అడుగులు వేయాలని పిలుపు ఇచ్చారు. సౌర విద్యుత్తును పూర్తిస్థాయిలో వినియోగించేందుకు అవసరమైన ప్రణాళికలను సత్వరం అమల్లోకి తేవాలన్నారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో మొత్తం 132 గ్రామాలను సోలార్ విద్యు త్తు వినియోగ మోడల్ గ్రామాలుగా మారుస్తామని, ఈ గ్రామాల్లో వంద శాతం సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ వినియోగిస్తారని సీఎం చెప్పారు. రాష్ట్రంలో సోలరైజేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని అదికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల గృహాలకు సోలార్ విద్యుత్ సౌకర్యంపై సమీక్షించా రు. వారి ఇళ్లపై సోలార్ విద్యుత్తు పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. పూర్తి సోలరైజేషన్ కార్యక్రమంలో భాగంగా కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టడంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గంలో వంద శాతం సౌర విద్యుత్తు

(మిగతా 2వ పేజీలో)

# అదానీ నిధులు వద్దన్నాం: సీఎం రేవంత్



**నేనేదో అప్పనంగా తీసుకున్నాననే**
**చర్చ జరగడం ఇష్టం లేదు: సీఎం రేవంత్‌రెడ్డి**

**రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని అదానీ సంస్థకు లేఖ రాశాం**

**నిధులు వద్దన్నంత మాత్రాన పాత ఒప్పందాల రద్దు సులువు కాదు**

**అసలు పెట్టుబడుల విషయంలో బీఆర్ఎస్ విధానమేంటి?**

**గతంలో వారు అదానీతో ఒప్పందాలు చేసుకున్నందుకు కేసీఆర్‌ను ప్రాసిక్యూట్ చేయాలా?.. వాళ్లది కడుపు మంట, కాకిగోల..**

**వాళ్లు అరుస్తుంటే మాకు ఉత్సాహం వస్తుంది**

**ఢిల్లీ వెళ్లేది బీఆర్ఎస్ వాళ్లలా పైరవీల కోసం కాదు..**

**రాష్ట్రానికి నిధుల కోసం వెళ్తున్నా.. మహారాష్ట్ర ఫలితాలపై కిషన్‌రెడ్డి ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపాటు**

హైదరాబాద్: రాష్ట్ర స్కిల్స్ యూనివర్సిటీ కోసం అదానీ సంస్థ ఇస్తామని ప్రకటించిన రూ. 100 కోట్లను తీసుకోవడం లేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అదానీ గ్రూపు విషయంలో వివాదాలు, జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే పక్క రాష్ట్రాల్లో జరుగుతున్న వివాదాలకు, తెలంగాణ ప్రభుత్వానికి సంబంధం లేదని పేర్కొన్నారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు జంగా రాఘవరెడ్డి, రోహిణ్‌రెడ్డి, సామా రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. సదుద్దేశంతో ప్రారంభించిన స్కిల్ వర్సిటీ వివాదాలకు లోనుకావడం తమకు ఇష్టం లేదని.. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని, తమను లాగొద్దని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు ఈ వ్యవహారాన్ని రాజకీయ కోణంలో చూడటం ద్వారా నిరుద్యోగులకు నష్టం చేసే వైఖరిని అవలంబించవద్దని విజ్ఞప్తి చేశారు.

### ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి కొర్పస్ ఫండ్ కింద నిధులు ఇచ్చేందుకు

(మిగతా 2వ పేజీలో)

# అన్న.. అదానీ.. అల్లుడు.. తమ్ముడు!

## ఆ నలుగురి కోసమే రేవంత్

వీళ్లపైనే రేవంత్ ధ్యాస.. వాళ్ల ప్రయోజనాల కోసమే పనులు
ముఖ్యమంత్రి పనిచేసేది పేద ప్రజల కోసం కాదు
మహాలక్ష్మి అన్నడు.. మహారాష్ట్రలో తన్నులు తిన్నడు
లగచర్లకు అధికారులు పోతే నిరసన తెలిపిండ్రు
సీఎం రేవంత్‌రెడ్డి పోతే ఉరికించి కొట్టుడు ఖాయం
ఎస్సీ, ఎస్టీ, బీసీల భూములూ గుంజుకుంటున్నరు
కాంగ్రెస్ గిరిజన ఎమ్మెల్యేలు రాళ్ల దాడి చేస్తరట!
ఇది కేసీఆర్ దళం, ఎవరికీ భయపడేది లేదు
మానుకోట గిరిజన మహాధర్నాలో కేటీఆర్





## టూరిజం హబ్‌గా ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలో పర్యాటకానికి అద్భుత అవకాశాలు
ఏటా పది శాతం వృద్ధికి చాన్స్
ఏకో టూరిజానికి ప్రత్యేక కార్పొరేషన్
ఆలయాల పవిత్రతను కాపాడేందుకు చర్యలు
డ్రెస్‌కోడ్‌పై భక్తులకు అవగాహన కల్పించాలి
హెరిటేజ్ ప్రాంతాలను గత పాలకులు తవ్వేశారు
వాటిని గుర్తించి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది
రాష్ట్రంలో పర్యాటకుల భద్రత చాలా ముఖ్యం

అమరావతి, నవంబరు 25 : రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, ఏపీని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు కేవలం టూరిజం ద్వారానే అభివృద్ధి చెందాయని చెప్పారు. ఏటా పది శాతం అభివృద్ధికి అవకాశం ఉన్న పర్యాటక రంగాన్ని సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే పర్యాటక రంగ

(మిగతా 2వ పేజీలో)

# పీఠికకు బాసట

**సామ్య, లౌకిక వాదాల చేర్పు సరైనదే.. అవతారికను సవరించే అధికారం పార్లమెంటుకు ఉంది.. విచారణ అనవసరం.. సామ్యవాదం అంటే సమానత్వం మతంలోని లోపాల నివారణ కూడా లౌకిక వాదంలో భాగం.. సుప్రీం వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ, నవంబరు 25: దేశంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించనున్న తరుణంలో సుప్రీంకోర్టు సోమవారం 'పీఠిక'కు సంబంధించి కీలక తీర్పును వెలువరించింది. 1976లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన అంశాలకు ఆమోదం తెలిపింది. రాజ్యాంగం అవతారికలో 'సామ్యవాదం', 'లౌకికవాదం', 'సమగ్రత' అన్న పదాలను చేర్చడాన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలను కొట్టివేసింది. ఈ అంశంపై విచారణ జరపాల్సిన పనిలేదని విస్పష్టంగా తెలిపింది. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, అత్యయిక పరిస్థితి అమల్లో ఉన్న సమయంలో రాజ్యాంగ సవరణ ద్వారా పీఠికలో ఈ పదాలను అదనంగా చేర్చారు. దీన్ని సవాలు చేస్తూ తొలిసారిగా 2020లో బలరాం సింగ్ అనే వ్యక్తి న్యాయవాది విష్ణు కుమార్ జైన్ ద్వారా పిటిషన్ వేశారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యుడు, బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి, న్యాయవాది, బీజేపీ నాయకుడు అశ్విన్ కుమార్ ఉపాధ్యాయలు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పి.వి. సంజయ్ కుమార్‌ల ధర్మాసనం శుక్రవారం తీర్పును వాయిదా వేసింది. సోమవారం సీజేఐ జస్టిస్ ఖన్నా తీర్పును వెలువరిస్తూ "ఈ విషయమై మరింత లోతుగా విచారణలు, తీర్పులు అవసరం లేదు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంటుకు ఉన్న అధికారం పీఠికకు కూడా వర్తిస్తుంది" అంటూ స్పష్టత ఇచ్చారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీ సవరణలు చేసేందుకు అడ్డంకి కాబోదని ధర్మాసనం తెలిపింది. ఆ తేదీ సవరణలు చేసేందుకు పార్లమెంటుకు ఉన్న అధికారాలను తగ్గించలేదని పేర్కొంది. ఆర్టికల్ 368 ప్రకారం

(మిగతా 2వ పేజీలో)

# అదానీ నిధులు వద్దన్నాం: సీఎం రేవంత్

చాలా సంస్థలు ముందుకొచ్చాయని సీఎం రేవంత్ చెప్పారు. అలాగే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద రూ.100 కోట్లు ఇచ్చేందుకు అదానీ సంస్థ ముందుకొచ్చిందని తెలిపారు. కానీ అదానీ సంస్థ అదేదో తెలంగాణ రాష్ట్రానికో, ముఖ్యమంత్రికో అప్పనంగా రూ.100 కోట్లు ఇచ్చినట్టు చర్చ జరుగుతోందన్నారు.

"అదానీ సహా ఇప్పటివరకు ఏ సంస్థ నుంచి తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. అదానీ సంస్థ నుంచి నిధులు తీసుకున్నారంటూ వ్యక్తిగతంగా నా గురించి చర్చ జరగడం నాకు, కేబినెట్ సహచరులకు ఇష్టం లేదు. అందుకే మా అధికారి జయేశ్‌రంజన్ ద్వారా అదానీ సంస్థకు లేఖ రాశాం. ఆ సంస్థ ప్రకటించిన రూ.100 కోట్లు స్వీకరించడానికి సిద్ధంగా లేమని, ఆ నిధులు ప్రభుత్వానికి బదిలీ చేయవద్దని ఆ లేఖలో స్పష్టం చేశాం" అని రేవంత్ తెలిపారు.

### ఒప్పందాల రద్దు అంత సులువుకాదు

అదానీ గ్రూపుతో గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటారా? అని మీడియా ప్రశ్నించగా.. అది అంత సులువైనది కాదని, అలా రద్దు చేసుకుంటే వారు కోర్టులకు వెళ్లే అవకాశం ఉంటుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. "అయినా అదానీ ఫ్లైట్‌లో ఆడంబరంగా తిరిగింది వాళ్లు. కేసీఆర్‌లా మేం అదానీ నుంచి అప్పనంగా తీసుకోలేదు. అదానీతో ఎన్నో ఒప్పందాలు చేసుకున్నవారు మాపై ఆరోపణలు చేస్తున్నారు. అసలు పెట్టుబడుల విషయంలో వారి విధానమేంటి? పెట్టుబడులు రాకపోతే తీసుకురాలేదంటారు. తెస్తే రద్దు చేసుకోవాలంటారు. అంటే గత ప్రభుత్వం అదానీ గ్రూపుతో జాతీయ రహదారులు, డేటా సెంటర్ల ఏర్పాటు కోసం ఒప్పందాలు చేసుకున్నందుకు కేసీఆర్‌ను ప్రాసిక్యూట్ చేయాలా? వారి మీద కూడా కేసులు పెట్టాలా?" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

### వాళ్ల కాకిగోలను పట్టించుకోబోం

పెట్టుబడుల విషయంలో తాము ఎవరికీ ఆయాచిత లబ్ధి చేకూర్చబోమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. "2023లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. 2024లో డిపాజిట్లు కోల్పోయింది. ఇప్పుడు మెదడు కోల్పోయింది. మీ కడుపు మంట మాకు తెలుసు. మీ దుఃఖం మాకు తెలుసు. మీ కాకిగోలను పట్టించుకోం. మీలాంటి వాళ్లు అరుస్తుంటే మాకు ఉత్సాహం వస్తుంది. మా కార్యకర్తలు సంతోషపడతారు. మీ క్షోభను చూస్తుంటే అప్పుడప్పుడు కోపం వస్తుంది. అయినా ఏకాగ్రత, కార్యదీక్షతో మేం ముందుకెళుతున్నాం" అంటూ బీఆర్ఎస్ నేతలను ఎద్దేవా చేశారు.

### ఆ ఎన్నికల్లో వచ్చింది లేదు.. పోయింది లేదు

జార?ండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఉప ఎన్నికలపై రేవంత్‌రెడ్డి స్పందిస్తూ... ఆ ఎన్నికల వల్ల ఎవరికీ వచ్చింది లేదని, ఎవరికీ పోయింది లేదని పేర్కొన్నారు. "మహారాష్ట్రలో బీజేపీ కూటమికి ఎక్కువ సీట్లు వచ్చాయి. జార?ండ్‌లో ఇండియా కూటమికి ఎక్కువ సీట్లు వచ్చాయి. కర్ణాటక అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. బెంగాల్‌లో బీజేపీ డిపాజిట్లు కోల్పోయింది. దేశంలోని రెండు లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు మోదీని ఓడించి రాహుల్, ఖర్గేల నాయకత్వాన్ని బలపర్చారు. కేరళలోని వాయనాడ్ నుంచి ప్రియాంకా గాంధీ భారీ మెజార్టీతో గెలిచారు. మహారాష్ట్రలోని నాందేడ్ లోక్‌సభ స్థానాన్ని మేమే గెలిచాం. దీన్నిబట్టి దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని, కిషన్‌రెడ్డిని ఛీ కొట్టారని అర్థమవుతోంది. అయినా కిషన్‌రెడ్డి ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు. ఆయనను



కేంద్ర మంత్రిగా చేయడం తెలంగాణ దురదృష్టం.." అని రేవంత్ విమర్శించారు.

### పైరవీల కోసం కాదు.. పెళ్లి కోసం ఢిల్లీ వెళ్తున్నా..

తాను ఢిల్లీ వెళ్లినప్పుడల్లా మంత్రివర్గ విస్తరణ గురించి వార్తలు వస్తున్నాయని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు తాను ఢిల్లీకి వెళ్తోంది లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమని చెప్పారు. సోమవారం రాత్రి వివాహానికి హాజరై... మంగళవారం ఉదయం తెలంగాణ ఎంపీలతో సమావేశమవుతామన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావించే వ్యూహంపై చర్చిస్తామని చెప్పారు. అందుబాటులో కేంద్ర మంత్రులెవరైనా ఉంటే కలుస్తామన్నారు. అయితే తాము బీఆర్ఎస్ నేతల్లా పైరవీలు చేసేందుకు, కాళ్లు పట్టుకునేందుకు, కేసుల నుంచి తప్పించుకునేందుకో, మోదీ ముందు మోకరిల్లేందుకో ఢిల్లీకి వెళ్లడం లేదని పేర్కొన్నారు. కేంద్రాన్ని నిలదీసి అయినా నిధులు తెచ్చుకునేందుకు వెళుతున్నామని.. ఎన్నిసార్లయినా వెళ్తామని రేవంత్ చెప్పారు. కేంద్రం సమాఖ్య స్ఫూర్తితో ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఇవ్వాలని ఇవ్వాలని... అదేమీ బీజేపీ ఖజానా కాదని వ్యాఖ్యానించారు. ఏ ఎన్నికలైనా బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించాలనేది కాంగ్రెస్ పార్టీ విధానమని, తనది కూడా అదే అభిప్రాయమని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

### కేటీఆర్ జైలుకెళ్లినా సీఎం అయ్యే చాన్స్ లేదు!

ఎప్పుడెప్పుడు జైలుకు పోదామా అని కేటీఆర్ ఎదురుచూస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. "జైలుకు వెళ్లినవారంతా ముఖ్యమంత్రులు అయ్యారని పేపర్లలో వార్తలు చూసి తాను కూడా జైలుకెళితే ముఖ్యమంత్రి అవుతానని కేటీఆర్ అనుకుంటున్నారు. కానీ కేటీఆర్ కన్నా ముందు ఆయన చెల్లెలు కవిత జైలుకు వెళ్లింది. ఇప్పుడిక సీఎం అవకాశం కూడా కేటీఆర్‌కు లేదు. సీఎం పోస్టు కోసం కేసీఆర్ కుటుంబంలో పోటీ ఎక్కువైంది. పదేళ్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తి తెలివిని వాడాలి. చిల్లర ఆలోచనలు మానాలి. ఏ ఎల్లయ్యో, పుల్లయ్యో, బోడిగాడో చెప్పినట్టు ప్రభుత్వం వ్యవహరించదు. ఇక నుంచి ఆయన పేరును సైకో రామ్‌గా ఫిక్స్ చేయండి" అని ఎద్దేవా చేశారు.

# అన్న.. అదానీ.. అల్లుడు.. తమ్ముడు!

వరంగల్, నవంబర్ 25 : పేదలు, రైతుల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేయడంలేదని.. సొంత అన్న, అదానీ, సొంత అల్లుడు, సొంత తమ్ముడి కోసమే పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఫార్మా విలేజీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి సొంత అల్లుడి ఫార్మా దుకాణం కోసం పేద రైతుల భూములను గుంజుకుంటున్నాడని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సీఎం కుర్చీలో కూర్చొని మరో పది రోజులైతే ఏడాదవుతుందని, అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. గ్యారెంటీల అమలులో విఫలమైనందుకు రాష్ట్ర ప్రజలకు రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు వచ్చేదని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత రైతు బంధు ఎగ్గొటిండని, రైతు బీమా బంధు పెట్టిండని, వడ్లకు బోనస్ బోగస్ అయ్యిందని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం పేరు చెప్పి రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో తన్నులు తిన్నాడని ఎద్దేవాచేశారు. తెలంగాణలో ఆడబిడ్డలకు నెలకు రూ.2500 ఇస్తున్నామని మహారాష్ట్రలో అబద్ధం చెప్పినందుకు అక్కడి ఆడబిడ్డలు గట్టిగా బుద్ధి చెప్పారని దెప్పిపొడిచారు. 'తెలంగాణ ఆడబిడ్డలను మోసం చేసిండు.. మమ్మల్ని కూడా మోసం చేయడానికే వచ్చిండు అని మహారాష్ట్ర ఆడబిడ్డలు ముందే గమనించిండ్రు.. అందుకే చైతన్యంతో కాంగ్రెస్‌ను తన్ని తరిమికొట్టిండ్రు' అని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోకవర్గం కొడంగల్‌లోని లగచర్ల గిరిజన, దళిత, పేద రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండకు నిరసనగా మహబూబాబాద్‌లో సోమవారం నిర్వహించిన గిరిజన మహాధర్నాలో కేటీఆర్ ప్రసంగించారు. '14 ఏండ్ల కిందట ఇదే మానుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఒక పెద్ద మలుపునకు కారణమైంది. మానుకోట రాళ్ల మహత్యమేమిటో తెలంగాణను అడ్డుకున్న ప్రతి ఒక్కడికీ తెలుసు' అని హెచ్చరించారు. 'ఎస్సీ, ఎస్టీ, బీసీల భూములను గుంజుకుంటం.. ఏం చేసుకుంటారో చేసుకోండి అని నియంతలా విర్రవీగుతున్న రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా మానుకోట మహాధర్నాకు పెద్దఎత్తున గిరిజనులు, పేద రైతులు తరలివచ్చిండ్రు' అని చెప్పారు. 'రేవంత్ సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని దుద్యాల మండలం లగచర్లలో తొమ్మిది నెలలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల భూములను



గుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నరు.. అందుకే అక్కడి రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తిరగబడ్డరు. పేద, చిన్న, సన్నకారు రైతులకు చెందిన మూడు వేల ఎకరాల భూములను ఫార్మా విలేజీ కోసం తీసుకుంటామని సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వం కాగితాల మీద కాగితాలు కదుపుతుంటే అక్కడ ఉండే మన లంబాడా గిరిజనులు, బంజారా ఆడబిడ్డలు తిరుగుబాటు చేసిండ్రు. భూముల కోసం అక్కడి రైతులు 9 నెలలుగా టెంట్ వేసుకుని ధర్నా చేస్తున్నరు' అని వివరించారు. వారితో మాట్లాడేందుకు ముఖ్యమంత్రికి 9 నెలలుగా సమయం దొరకడం లేదని విమర్శించారు. మానుకోటలో ధర్నా కోసం డీజీపీకి ఫోన్ చేస్తే 30 మంది రైతుల కోసం సంఘీభావంగా మానుకోటలో ధర్నా ఎందుకు అన్నారని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ పేదలు, దళిత, గిరిజన, బలహీన అన్నదమ్ములున్నారో వారందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టంచేశారు.

# రాజ్యాంగ వజ్రోత్సవాలు

## దేశమంతటా నేటినుంచి ఏడాది పాటు

## నేడు పార్లమెంటు ఉభయసభల భేటీ

## వేదిక కానున్న చారిత్రక సెంట్రల్ హాల్

న్యూఢిల్లీ: రాజ్యాంగానికి ఆమోదముద్ర పడ్డ చరిత్రాత్మక సందర్భానికి మంగళవారంతో 75 ఏళ్లు పూర్తవుతున్నాయి. దాంతో మంగళవారం నుంచి ఏడాది పొడవునా రాజ్యాంగ దిన వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాంగ ప్రాశస్త్యానికి ప్రచారం కల్పించడం, దానిపట్ల పౌరుల్లో అవగాహనను మరింతగా పెంచడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు రూపొందించింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా విద్యా సంస్థల్లో రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనం వంటివి జరగనున్నాయి. రాజ్యాంగ నిర్మాతల కృషిని పార్లమెంటు మరోసారి నెమరువేసుకోనుంది. వారికి ఘనంగా నివాళులు అర్పించనుంది. ఇందుకోసం ఉభయ సభలు మంగళవారం ప్రత్యేకంగా సమావేశం అవుతున్నాయి. 1946 డిసెంబర్ 9న రాజ్యాంగ పరిషత్ తొలిసారి భేటీ అయిన పార్లమెంటు పాత భవనంలోని చారిత్రక సెంట్రల్ హాలే ఇందుకు వేదిక కానుండటం విశేషం. ఇందుకోసం సెంట్రల్ హాల్ సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. అనంతరం ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తమ భావాలను పంచుకుంటారు. రాష్ట్రపతి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఉభయ సభల ఎంపీలంతా పాల్గొంటారు.



రాజ్యాంగ దిన వజ్రోత్సవాలను పురస్కరించుకుని కాన్‌స్టిట్యూషన్75డాట్‌కామ్ పేరిట ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా కేంద్రం రూపొందించింది.

### ఆ చరిత్రాత్మక దినాన...

1946 డిసెంబర్ 9న పార్లమెంటు పాత భవనం సెంట్రల్ హాల్లో రాజ్యాంగ పరిషత్ తొలి భేటీ జరిగిన క్షణాలను లోక్‌సభ భావోద్వేగపూరితంగా స్మరించుకుంది. "చెప్పదగ్గ స్వాతంత్ర్య సమరానికి సారథ్యం వహించిన మహామహులైన నేతలు ఆ రోజున ఇదే హాల్లో అర్ధచంద్రాకృతిలో వరుసలు తీరి ఆసీనులయ్యారు. ముందు వరుసలో జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, ఆచార్య జేబీ కృపాలనీ, అబుల్ కలాం ఆజాద్ తదితరులు కూర్చున్నారు. బాబూ రాజేంద్రప్రసాద్ అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు" అంటూ లోక్‌సభ వెబ్‌సైట్ నాటి స్మృతులను మరోసారి గుర్తు చేసుకుంది.

# కళ్యాణ్ దుర్గం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.యువరాజ్

జనసముద్రం న్యూస్, నవంబర్ 25, కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణ్ దుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి. యువరాజ్ సోమవారం కళ్యాణ్ దుర్గం పోలీస్ స్టేషన్ నందు పద వీ బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ కు వచ్చిన ఇన్స్పెక్టర్ జి.యువరాజ్ కి కు పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ క ళ్యాణ్ దుర్గం టౌన్ లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించ కుండా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు



# స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేయాలి

పథకాన్ని అమలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. కుప్పంలో 50,314 ఇళ్లు సోలార్ విద్యుత్‌కు అనుకూలంగా ఉన్నాయని, 2,66,15,521 చదరపు అడుగుల విస్తీర్ణంలో సోలార్ రూఫ్ టాప్ విద్యుదుత్పత్తికి అవకాశం ఉందని వెల్లడించారు. కుప్పం రెస్కో ప్రాజెక్టుకు మొత్తం రూ.286 కోట్ల వ్యయం అవుతుందని, ఇందులో రూ.114 కోట్లను లబ్ధిదారులు రుణంగా పొందే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసి వాటికి సౌర విద్యుత్తును అందిస్తామ ని చంద్రబాబు తెలిపారు. దీనివల్ల 100 మెగావాట్లకు సుమారుగా రూ.349 కోట్ల నుంచి రూ.379 కోట్ల మేర ఆదా అవుతుందన్నారు. లక్ష యూనిట్లకు పైగా విద్యుదుత్పత్తి లక్ష్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు కోసం 2,186 ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించామన్నారు. 19,53,369 చదరపు మీటర్ల పరిధిలో సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తే ఏడాదికి రూ. 262.25 కోట్ల వ్యయం అవుతుందని సీఎం చెప్పారు. ఎన్టీపీసీ విద్యుత్తు వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ దీన్ని చేపట్టనున్నదని, దీనికి ప్రభుత్వ గ్యారెంటీ ఇవ్వనుందని చెప్పారు. కాగా, సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటులో పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. వ్యవసాయ పంపుసెట్ల కోసం పీఎం కుసుమ్‌ను అమలు చేస్తామన్నారు.

### 30 లక్షల ఇళ్లలో పీఎంఎస్జీఎంబీవై

పీఎం సూర్యఘర్-ముఫ్త్ బిజిలీ యోజన పథకంలోకి కోటి గృహాలను తేవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లకు ఈ పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్దేశించింది. ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు రూ.50,000 ఖర్చు అవుతుండగా.. కేంద్రం రూ. 30,000 సబ్సిడీ ఇస్తోంది. అదే విధంగా 3 కిలోవాట్‌లకు పెట్టుబడి రూ.1.45 లక్షలకుగాను కేంద్రం రూ.78,000 సబ్సిడీ ఇస్తుంది. రాష్ట్రంలో ఈ పథకానికి సమ్మతి తెలుపుతూ ఇప్పటి వరకూ 6,33,045 మంది గృహ విద్యుత్తు వినియోగదారులు రిజిస్టర్ చేసుకున్నారని అధికారులు తెలిపారు. వీరిలో పీఎం సూర్య ఘర్ పథకానికి 70,110 దరఖాస్తు చేసుకున్నారని, 4,961 గృహాలపై సోలార్ ప్యానల్స్ అమర్చడం పూర్తయిందని వివరించారు.

# టూరిజం హబ్‌గా ఆంధ్రప్రదేశ్

అభివృద్ధికి కీలక నిర్ణయాల తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై సహచర మంత్రులు, అధికారులతో పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ "రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలి. కర్నూలు జిల్లా ఆదోని, దొండపాడు, ఉమ్మడి కడప జిల్లా సిద్ధవటం లాంటి ప్రాంతాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్ పార్క్‌ు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎకో టూరిజానికి సంబంధించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాం" అన్నారు.

### రాష్ట్రంలో అడ్వెంచర్ థీమ్ పార్కులు

"కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో విద్యార్థుల కోసం అడ్వెంచర్ థీమ్ పార్కులు ఏర్పాటు చేశారు. అలాంటి థీమ్ పార్కులు మన రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. నంద్యాలలో ఏనుగుల క్యాంపులు ఉన్నాయి. గండికోట, హార్స్‌లీహిల్స్‌ల్లో అద్భుతమైన కొండ ప్రాంతాలున్నాయి. సినిమాల ద్వారా పర్యాటక ప్రాంతాలకు సులువుగా ప్రచారం కల్పించవచ్చు. ఒక సినిమాలో ఒక స్పాట్‌ను ప్రమోట్ చేస్తే అదే కరపత్రంగా మారుతుంది. కుంకీ ఏనుగుల కోసం కర్ణాటక వెళ్లినపుడు ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీశైలానికి కాలినడకన వచ్చే భక్తుల ప్రస్తావన తెచ్చారు. వారికి గతంలో ఉండే సౌకర్యాలు ప్రస్తుతం తీసేశారని ఆయన చెప్పారు. సీఎంతో సమావేశం సందర్భంగా అటవీశాఖ అధికారులు మా దృష్టికి తెచ్చిన టూరిజం పోలీసింగ్ అంశం కూడా చర్చకు వచ్చింది. మన దగ్గర దేవాలయాలు అంటే పిక్నిక్ స్పాట్స్‌లా మారిపోయాయి. ఆలయాల పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకోవాలి. ఆలయ ప్రాంగణాల్లో క్రమశిక్షణ, డ్రెస్‌కోడ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలి. హెరిటేజ్ ప్రాంతాలను గత పాలకులు తమ స్వార్థానికి తవ్వేశారు. వాటిని గుర్తించి, కాపాడుకోవాలి. ముఖ్యంగా పర్యాటకుల భద్రత చాలా అవసరం" అని పవన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, దేవదాయ శాఖ కమిషన్ ఎస్.సత్యనారాయణ, పర్యాటక శాఖ సెక్రటరీ వి.వినయ్ చంద్, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పీఠికకు బాసట

రాజ్యాంగ సవరణలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని తెలిపింది. రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26న ఆమోదించగా అనంతరం ఎప్పుడో 1976లో పీఠికను సవరించి 'సామ్యవాదం', 'లౌకికవాదం' అన్న పదాలను ఎలా చేర్చుతారంటూ సుబ్రహ్మణ్య స్వామి ప్రశ్నించారు. అలా చేర్చడం ద్వారా మొదటి నుంచే ఈ భావనలు అమల్లో ఉన్నట్టైందని అభ్యంతరం చెప్పారు. దీనిపై ధర్మాసనం స్పష్టతనిస్తూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేదీ సవరణలకు అడ్డంకి కాబోదని తెలిపింది. "రాజ్యాంగ సవరణకు 368 అధికరణం ద్వారా పార్లమెంటుకు సంక్రమించిన అధికారం నిర్వివాదమైనది. ఆ అధికారాన్ని ఇప్పుడు సవాలు చేయలేదు" అని పేర్కొంది.

### సమానత్వ భావనకు మరో రూపం

పిటిషనర్లు ప్రధానంగా అభ్యంతరం తెలిపిన 'సామ్యవాదం', 'లౌకికవాదం' అన్న పదాల చేర్పుపై ధర్మాసనం వివరణ ఇచ్చింది. ఇది రాజ్యాంగం మౌలిక సూత్రమైన 'సమానత్వం' అన్న భావనను మరో రూపంలో చెప్పడమేనని స్పష్టం చేసింది. పీఠికలో 'లౌకిక వాదం' అన్న పదాన్ని ఎందుకు చేర్చాల్సి వచ్చిందన్న దానిపై జస్టిస్ ఖన్నా వివరణ ఇస్తూ.. "సమానత్వానికి, ప్రజా ప్రయోజనానికి అడ్డంకులు కలిగించేలా మత విశ్వాసాలు ఉంటే అందులో రాజ్యం జోక్యం చేసుకుంటుంది. ఈ స్పష్టత కోసమే పీఠికలో 'సెక్యులర్' అన్న పదాన్ని పొందుపరిచారు" అని వివరించారు. లౌకికవాద భావనను దేశ పరిస్థితులకు అనుగుణంగానే అర్థం చేసుకోవాలన్నారు.




## ఇన్విటేష్నల్ కరాటే లో ప్రతిభ చూపిన విద్యార్థులు

జనసముద్రం న్యూస్,మధురవాడ, విశాఖపట్నం,,నవంబర్25 ఇన్విటేషనల్ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్షిప్ పోటీలు కావేరి ఫన్షన్ హాల్, గురుద్వారా జన్షన్ వద్ద నిన్న జరిగిన పోటీలందు ఇంటర్నేషనల్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ జపాన్ ఆఫ్ ఇండియా సంస్థ స్టూడెంట్స్ కటా, కుమితే పోటీలన్నందు పలు పతకాలు సాధించినట్లు చీఫ్ కోచ్ బి.రాజేష్ తెలియజేశారు.సీనియర్ విభాగంలో పి.గోవర్ధిని కటా నందు గోల్డు మెడల్, కుమిటే నందు సిల్వర్ మెడల్, సబ్ జూనియర్స్ నందు బి. కుశాలు రెడ్డి కటా నందు గోల్డ్ కుమితె నందు బ్రాంజ్ మెడల్, పి. దుర్గేశ్వర్ కటా లో సిల్వర్ కుమిటె లో సిల్వర్, జె. ప్రభువర్ధన్ కటా లో బ్రాంజ్ ,కుమితే లో బ్రాంజ్, ఉప్పిలి భారత్ కుమర్ కటా లో బ్రంజ్ కుమితే లో బ్రాంజు, వి. వయ్. డి. జి.కిషోర్, వి.సుశాంత్, యం.డి.బిలాల్ అలమ్ లు చెరో రెండేసి మెడల్ సాధించారని వీరిని వి. యస్. టి స్కూల్ ప్రిన్సిపాల్ జి.యస్. నాయుడు గారు అభినందించి నట్లు చీఫ్ కోచ్ బి. రాజేశ్వరరావు తెలియజేయటం జరిగింది.



## మాచర్ల మండలంలో వైసీపీ కి భారీ షాక్ టీడీపీ లో చేరిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు

జనసముద్రం న్యూస్, మాచర్ల, నవంబర్ 25.

మాచర్ల మండలంలో వైసిపి పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత మాజీ జెడ్పిటిసి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామపంచాయతీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీ కండువా కప్పుకున్నారు. గోపిరెడ్డి తో పాటు మరి కొంతమంది వైసీపీ నాయకులు కూడా పార్టీ కండువా కప్పుకొని టీడీపీ లో చేరారు.



## చిట్వేల్ తాసిల్దార్ కార్యాలయం దగ్గర కరపత్రాలు విడుదల చేసిన రైతు కార్మిక సంఘ నాయకులు

చిట్వేల్ నవంబర్ 25వ జనసముద్రం న్యూస్

చిట్వేల్ మండలంలో ఈరోజు నవంబర్ 26 వ తేదీన కార్మిక, కర్షక, రైతు, ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయాలలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆల్ ట్రేడ్ యూనియన్, రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి యదురూరి సుజాత, వీఆర్ఏల సంఘం డివిజన్ అధ్యక్షులు కొరముట్ల సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివ నందు, ఆనందయ్య, వీఆర్ఏలు .సుబ్బరాయుడు, రవికుమార్, .శ్రీనివాసులు,చంద్ర,పెంచలయ్య,రామయ్య తదితరులు పాల్గొన్నారు



## ముదిరాజ్ కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని



జనసముద్రంన్యూస్, దాచేపల్లి, పల్నాడు జిల్లా, నవంబర్ 25.కార్తీక మాసం సందర్భంగా పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణంలో ఆదివారం ముదిరాజ్ కళ్యాణ మండపానికి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తొలివిడతగా 20 లక్షల రూపాయలతో ముదిరాజు కళ్యాణమండపం భవనం నిర్మిస్తానని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. త్వరలో పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు ముదిరాజ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుర్రం శ్రీనివాసరావు, దాచేపల్లి మండల అధ్యక్షులు యల్లబోయిన రామకోటయ్య , సీమాంధ్ర న్యూస్ ఎడిటర్ సీనియర్ జర్నలిస్ట్ చిట్టేటి రాజేంద్రప్రసాద్ , గుంటూరు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తాతనబోయిన మల్లికార్జునరావు, దాచేపల్లి ముదిరాజ్ సంఘ సీనియర్ నాయకులు బొడ్డు పెద్ద నరసింహారావు, పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షుడు గువ్వల సైదయ్య , పిడుగురాళ్ల సంఘ నాయకులు మంచికల్లు శివ, సంఘ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెరువు ఆయకట్ట పొలాల సాగునీటి కాలువను కాపాడండి

### ఏ.యు. డి. సి. మరియు టిడిపి. ఇంచార్జ్ రూపానంద రెడ్డి వారికి.

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వారికి ప్రత్యేక ఫిర్యాదు

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్: నవంబర్ 25 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లె పంచాయతీ రాళ్లచెరువు పల్లె చెరువు ఆయకట్ట భూముల సాగునీటి కాలువను సిమెంట్ వీధిరోడ్డు నిర్మాణం చేయుటకు కావలసిన సామాగ్రిని తరలిస్తున్నట్లు గుర్తించిన ఆయకట్టు పొలాల సాగునీటి కాలవ రక్షణ కొరకు సాగునీటి కాలవ క్రింద పొలాల వారు ప్రత్యేకంగా అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారికి, రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ. శ్రీధర్ వారికి ప్రత్యేక ఫిర్యాదు చేస్తూ సదరు ఫిర్యాదు నకలను గ్రామ రెవిన్యూ అధికారి వారికి, మండల తాసిల్దార్ వారికి, మండల అభివృద్ధి అధికారి వారికి, రాజంపేట సబ్ కలెక్టర్ వారికి, అన్నమయ్య జిల్లా డిఆర్ఓ వారికి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారికి, రోడ్ల భవనాల శాఖ మంత్రి వారికి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వారికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారికి ప్రత్యేక ఫిర్యాదులను పంపిస్తూ చెరువు ఆయకట్ట సాగునీటి కాలువలతో సాగునీటి ద్వారా పంట పొలాలను సాగు చేసుకునేవారు బోరు బావి స్తోమత లేని వారు చెరువు కట్ట సాగునీటి కాలువను నమ్ముకొని ఎదురుచూస్తున్న వారికి చెరువు ఆయకట్ట పొలాలను తరి పొలం చెరువు ఆయకట్ట సాగునీటి కాలువ ద్వారా పంటలో పండించుకునేవారు ఎంతోమంది జరుగుతున్న అన్యాయాన్ని బహిరంగంగా విమర్శిస్తున్నారు కొందరు స్వయంగా ప్రభుత్వ ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ఫిర్యాదులు అందిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెరువు ఆయకట్ట సాగునీటి కాలువకు ఆటంకం



కలిగించకుండా జిల్లా సర్వేర్ ద్వారా సర్వే జరిపించి కాలువ ప్రక్కన ఉన్న పంట పొలాల వారిని ఒప్పించి వారికి నష్ట పరిహారం కట్టిస్తూ కాలువ ప్రక్కన ఉన్న రోడ్డుకు అవసరమైన భూమిని కొని కొనుగోలు చేసి రోడ్డు కొరకు భూములు కోల్పోతున్న వారిని ప్రభుత్వం సరైన మొత్తం నష్టపరిహారంగా చెల్లించి రోడ్డును ఏర్పాటు చేయవలసిందిగా చెరువు ఆయకట్ట సాగునీటి కాలువ క్రింద త రి పొలాల వారు కోరుతున్నారు.తరి పొలాల రైతుల తరఫున తరిపొలం ఉన్న దివ్యాంగ రైతు ప్రత్యేకంగా కోరుచున్నారు.

# డప్పేపల్లి పుల్లగూర అరవింద్ ఇంటిలో ఘనంగా అంబులం పూజ

### ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే అయ్యప్ప దీక్ష పరమార్థం

### పూజలో పాల్గొన్న వందలాది మంది అయ్యప్ప భక్తులు

లక్కిరెడ్డిపల్లెరిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం, జానసముద్రం న్యూస్, నవంబర్ 25 చిన్న పెద్ద,కుల ,మత,ప్రాంతీయ బేధాలు లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే అయ్యప్ప దీక్ష పరమార్థమని గురుస్వాములు వెంకటేష్, బసిరెడ్డి,గంగరాజు, గంగయ్య లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని దప్పేపల్లే గ్రామం వీరారెడ్డిగారిపల్లె చెందిన పుల్లగుర అరవింద్ స్వామీ ఆధ్వర్యంలో గురుస్వాములు అంబులం పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి ముందుగా అభిషేక పూజలు నిర్వహింపజేశారు. అయ్యప్ప దీక్షతో ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడిన జీవన విధానం , ధార్మిక భావాలు అలవర్చుకోవచ్చునని గురు స్వాములు పేర్కొన్నారు.అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవోపేతంగా అంబులం పూజ ఏర్పాటు చేయడంతో అయ్యప్ప భక్తులతో వీరారెడ్డిగారిపల్లె మారుమ్రోగిపోయింది. రామాపురం, చక్రాయయపేట, గాలివిడు మండలాలు నుండి పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు



తరలి రావడంతో స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప భజనలతో భక్తులు పరవశించి పోయారు. మేదరపల్లె చెక్కభజన రవి బృందం అయ్యప్ప భజన పాటలతో అలరింపజేశారు. అయ్యప్ప భక్తులకు పలు రకాల తో కూడిన అన్నదానం (భిక్ష)కార్యక్రమంను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు బుజ్జి,సుధీర్ కుమార్, గంగాధర్ రాజు, సభా పతి , వేణు, కుమార్, పెద్ద సంఖ్యల అయ్యప్ప భక్తులు, పాల్గొన్నారు.

## గుడివాడ లోని శైవ క్షేత్రాల్లో చివరి కార్తీక సోమవార పూజలు...భక్తులతో పోటెత్తిన ఆలయాలు



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.25. కార్తీకదీప పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటున్న మహిళా భక్తులు..భక్తులు పవిత్రంగా భావించే కార్తీకమాస చివరి సోమవారం సందర్భంగా పట్టణంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుండే దేవాలయాల్లో వేద పండితులు స్వామివారికి విశేష అభిషే కాలు ప్రత్యేక పూజలు నిర్వహించగా..వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని గుడివాడలోని ప్రధాన ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం.. శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం.. శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం.. శ్రీ రామలింగేశ్వర దేవాలయల్లో తెల్లవారుజాము 4 గంటల నుండి నిరంతర దర్శనం కల్పించడానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయాల్లో భక్తులు దీప పూజలు నిర్వహిస్తూ స్వామి వారికి తమ మొక్కులను తొలగించుకున్నారు. చివరి సోమవారం కావడంతో ఆలయాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. దేవాలయాల్లో దీపాలు వెలిగిస్తూ పూజలు నిర్వహించుకునే మహిళా భక్తులకు ఎటువంటి



అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని దేవాదాయ శాఖ అధికారి కందుల గోపాలరావు మీడియాకు తెలియజేశారు..



## కార్తీక సోమవారం సందర్భంగా మేడపాటి సత్యనారాయణ రెడ్డి శ్రీమతి వరలక్ష్మి దంపతులు చేతులు మీదగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:24తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది..31వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక సోమవారం సందర్భంగా కీర్తిశేషులు చెల్లారెడ్డి జ్ఞాపకార్థం సత్యవతి వారి కుమారుడు మేడపాటి సత్యనారాయణరెడ్డి శ్రీమతి వరలక్ష్మి దంపతులు వారి కుమారుడు చెల్లారెడ్డి శ్రీమతి వరలక్ష్మి దంపతులు వారి మనవడు తేజేష్ రెడ్డి మనవరాలు వానమైత్రీ భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు మేడపాటి సత్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు



## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 25.మాచర్ల నియోజకవర్గ పరిధిలో పలువురికి మంజూరైన 34 లక్షల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం అందజేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 27 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వెల్దుర్తి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ మార్మత్తులకు స్పందించిన ఎమ్మెల్యే చిర్రీ

జన సముద్రంన్యూస్ పోలవరం ప్రతినిధి

జీలుగుమిల్లి మండల కేంద్రం ప్రధాన కూడలిలో జాతీయ రహదారి మరమ్మతులకు అధికారులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశం.స్పందించిన అధికారులు వారం రోజుల్లో రోడ్డు మరమ్మతులు పూర్తి చేస్తాం అన్నారు. పాలచర్ల రోడ్డులో సగం నిర్మాణం లో ఆగిన సిసీ రోడ్డు కి మోక్షం.పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం నుండి సంబంధిత అధికారులకు ఆదేశం. నియోజవర్గంలో గుంతలు లేని రోడ్లు, పేదవారికి ఇల్లు, ప్రతి గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చేయడమే నా ఆశయం. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడి.



## పోలేపల్లి గ్రామంలో శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, నవంబర్ 25.

దుర్గి మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శివాలయం నిర్మాణానికి మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి 25.11.2024 అనగా సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో చేపట్టిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ గ్రామ శివాలయ నిర్మాణంలో భాగస్వామ్యం అవటం ఎంతో ఆనందకరమని ఇలాంటి బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యన్ని కావటం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే జూలకంటి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## శిరిగిరిపాడు లో నూతన పెట్రోల్ బంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 25.

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్నటువంటి పెట్రోల్ బంక్ నిర్మాణానికి మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిరిగిరిపాడు ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత రైతాంగానికి ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి నీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## పరస్పర సహకారం, సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, దుర్గి మండలం, నవంబర్ 25.

పల్నాడు జిల్లా దుర్గి మండల పరిధిలోని గ్రామాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం దుర్గి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మండల పరిషత్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని మాట్లాడారు. అధికారులు ప్రజా ప్రతినిధులు భేషజాలకు పోకుండా పరస్పర సహకారం సమన్వయంతో ప్రణాళికబద్ధంగా శాఖల వారీగా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని కోరారు. స్వల్పకాలిక ప్రయోజనాల కొరకు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాల కొరకు పనులు చేయాలని అధికారులను కోరారు. మండల పరిధిలో శాఖల వారీగా అభివృద్ధికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, మండల పరిషత్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పలువురు దుర్గి మండల ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివ కేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీక మాసం

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 25.

శివకేశవులకు కార్తీక మాసం ఎంతో ప్రీతికరమైనదని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రాంతంలో గల వివిఎన్ గార్డెన్స్ నందు బ్రహ్మకుమారిస్ ఓంశాంతి స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాసం ఆధ్యాత్మిక రహస్యం కార్యక్రమానికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కార్తీకమాసానికి మించిన మాసం లేదని ఈ మాసంలో చేపట్టిన ఎటువంటి కార్యక్రమమైన దిగ్విజయంగా ముగిస్తారని ఆయన అన్నారు. బ్రహ్మకుమారిస్ సంస్థ గురించి సంస్థ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. 1937 రాజస్థాన్లో స్థాపించిన ఈ సంస్థ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందటం సంతోషకరమన్నారు. ఈ సంస్థ చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలు, మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ ఉన్నతికి పాటుపడుతుందని, ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమన్నారు. ప్రజలు భక్తి భావంతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకొని తోటి వారికి సహాయ పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కంభంపాటి అనిల్, డాక్టర్ కమలహాసన్ రావు, బ్రహ్మకుమారి, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల అండర్ 14 ఖో ఖో పోటీల్లో గుంటూరు జిల్లా బాలురు జట్టు ఘన విజయం

### విజేతలకు బహుమతులు అందజేసిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి






జనసముద్రం న్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, నవంబర్ 25.ఆంధ్రప్రదేశ్ 68వ అంతర జిల్లాల అండర్ 14, బాలుర, బాలికల ఖో–ఖో క్రీడా పోటీలు పల్నాడు జిల్లా కారంపూడి బ్రాహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత మూడు రోజుల నుండి ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం బాలురు విభాగం లో ప్రధమ స్థానం గుంటూరు జిల్లా జట్టు దక్కించుకుంది. ద్వితీయ స్థానం ప్రకాశం జిల్లా జట్టు, తృతీయ స్థానం చిత్తూరు జట్లు దక్కించుకున్నాయి.బాలికల విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది చిత్తూరు జిల్లా జట్టు. ద్వితీయ స్థానం శ్రీకాకుళం జిల్లా జట్టు దక్కించుకుంది. తృతీయ స్థానంలో విశాఖపట్నం జిల్లా లు విజయం సాధించారు .విజేతల యిన క్రీడాకారులకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు క్రీడలు ఎంతో స్ఫూర్తిదాయకమని, ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల వ్యాయామం చేసినట్లుగా ఉంటుందని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరస్వతి , పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య , జనసేన సమన్వయకర్త బుసా రామాంజనేయులు ,గోళ్ళ సురేష్ యాదవ్, మునుకోటి సత్యం, కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాల కృష్ణ ,పూర్ణ , సత్యం, యస్. వి. ఆర్ కృష్ణ , కాసుల శంకర్ పాఠశాల విద్యాకమిటి చైర్మన్ బాలు నాయక్ , పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేష్ , టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వర్ణ రాజు, శ్రీనివాసరావు, చినరత్తయ్య, చిరంజీవి రావు, రాధాకృష్ణమూర్తి, కాళేశ్వరరావు, బండ్ల ప్రసాద్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు, బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన మెట్టు గోవిందరెడ్డి, గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం సాకీనా మేడం

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 25.

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు మాచర్ల జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలలో విద్యార్థులకు బహుమతులు అంద చేసినట్లు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టుగోవింద రెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద రామకృష్ణ మిషన్ ను స్థాపించి 125 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాచర్ల పట్టణంలోని ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలో "భారత జాతి కి నా హితవు" అనే పుస్తకం ఆధారంగా విద్యార్థినీ, విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించినట్లు గోవింద రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా జాగృతి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సాకీనా మేడం మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే నైతిక ఆధ్యాత్మిక, విలువలు పెంపొందించే విధంగా పరీక్షలు నిర్వహించడం చాలా ఆనందదాయకమ న్నారు. స్వామి వివేకానంద కలలు కన్నా నవభారత నిర్మాణం జరగాలంటే విద్యార్థినీ, విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, దేశభక్తి ముఖ్యంగా స్వామి వివే కానంద ని స్ఫూర్తిగా తీసుకొని ఆ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు శ్రీరామకృష్ణ సేవా సభ్యులు పాల్గొన్నారు.



# పామిడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ర్యాలీ గా "పారిశ్రామిక సందర్శన కార్యక్రమం"


జనసముద్రం న్యూస్ నవంబర్ 25 ( పామిడి )పామిడి టి.సి.ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ విద్యను రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపబడుతున్నది. విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా వృత్తి విద్యను కూడా అందిస్తున్నారు. నూతన విద్యా విధానం ప్రకారం జనరల్ సబ్జెక్టుతోపాటు ఒక వృత్తి విద్యను కూడా విద్యార్థులు నేర్చుకొని సమాజంలో నిరుద్యోగాన్ని తొలగించేందుకుగాను 2016 నుండి ఈ వృతి విద్యలను పాఠ్యాంశంగా చేర్చారు దీనిలో భాగంగా 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు నిన్నటి రోజున ఎద్దులపల్లి రోడ్డులో నందు గల కంట్రీ డిలైట్ బీజాపూర్ డైరీ ప్రైవేట్ లిమిటెడ్ ను విద్యార్థులు సందర్శించారు. ఇందులో పాల సేకరణ , పాలసీతలికరణ , వీటిలో లాక్టో శాతం మరియు ఎలక్ట్రికల్ పరికరాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్లాంట్ మేనేజర్ అయినటువంటి పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి మానవాళికి స్వచ్ఛమైన పాలు చాలా అవసరమని , కానీ కలుషిత పాల వల్ల ప్రజలకు హానికరం చేసే ద్రవంగా మారుస్తున్నారని అందువల్ల ప్రజలు చాలా అనారోగ్యాలు పాలవుతున్నారని మరియు చిన్న పిల్లలకు కూడా అనారోగ్యం చేకూరుస్తుందని తెలిపారు. అందువల్ల కంట్రీ డిలీట్ వారు కేవలం స్వచ్ఛమైన పాలన మాత్రమే స్వీకరిస్తూ వాటిని పరిశీలిస్తూ, శుద్ధి చేస్తూ ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు ఈ పరిశ్రమ సందర్శించిన విద్యార్థులు శ్రద్ధతో పరికరాల పనితీరును నేర్చుకున్నందుకు గాను గవర్నమెంట్ వారికి టి సి గవర్నమెంట్ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా రాబోయే కాలంలో ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని తాము కోరుకుంటున్నాటు తెలిపారు.ప్రధానోపాధ్యాయులైనటువంటి కే రామకుమార్ మాట్లాడుతూ ఈ నైపుణ్య విద్య అందించడం ద్వారా పిల్లలు చిన్న వయసులోనే పరిశ్రమల పనితీరును తెలుసుకొని ముమ్మందు వారు కూడా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరో ఇద్దరికి ప్రత్యక్ష ఉపాధిని చేకూర్చవచ్చినని లేదా ఈ విద్య ద్వారా వారు సర్టిఫికెట్ పొందిన తర్వాత ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగాలకు అర్హులుగాపేర్కొన్నారు.సందర్శనలో భాగంగా ఒకేషనల్ సబ్జెక్ట్ విద్యార్థులైనటువంటి ఎలక్ట్రానిక్స్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్







విద్యార్థులు, ఒకేషనల్ ఉపాధ్యాయులు బి సత్యం, జి రమాదేవి ఇతర ఉపాధ్యాయులు అయినటువంటి టి ఆరిఫ్ భాష, పిడి రామకృష్ణ, నాగరాజు, మస్తాన్వలి మరియు మల్లికార్జున పాల్గొనడం జరిగింది.



## నూతన విద్యుత్ శాఖ ఈఈ కి శుభాకాంక్షలు తెలిపిన రెడ్యా

జనసముద్రంన్యూస్, నవంబర్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల డివిజన్ విధ్యుత్ శాఖ నూతన ఈఈ ని కాంట్రాక్టర్ రెడ్యా నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## అహుడా " చైర్మన్ " ప్రమాణస్వీకారనీ కీ హాజరైన పామిడి జనసైనికులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 25 ( పామిడి )అనంతపురం జిల్లా అధ్యక్షులు, జనసేన పార్టీ అనంతపురం అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా ) చైర్మన్ గా నియమితులై పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ తరపున జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు హాజరై టీ .సి .వరుణ్ కి శుభాకాంక్షలు, తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం, జనసేన పార్టీ పామిడి మండలం ముఖ్య యువ నాయకులు, జనసేన పార్టీ సీనియర్ కార్యకర్తలు,నక్కల రామాంజనేయులు, సూర్య నారా యణ, వడ్డేరాము ,వీరప్రతాప్, రాజు, గుల్యాపాలెం నాగేంద్ర , నాగరాజు, నక్కల నవీన్, రవి తేజ, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాచర్ల స్వామి వివేకానంద ఆశ్రమానికి ఫ్యాన్లు అందజేసిన లక్ష్మీనారాయణ

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 25.

మాచర్ల పట్టణంలోని స్వామి వివేకానంద ఆశ్రమానికి రోటరీ క్లబ్ మెంబర్ మరియు శ్రీ మీనాక్షి కంటి ఆసుపత్రి డైరెక్టర్ అయినటువంటి లక్ష్మీనారాయణ అడగ్గానే మానవసేవయే మాధవసేవ గా భావించి 20వేల రూపాయలు విలువ చేసే నాలుగు సీలింగ్ ఫ్యాన్లు అందజేసినందుకుగాను స్వామి వివేకానంద ఆశ్రమ డైరెక్టర్ మెట్టు గోవింద్ రెడ్డి లక్ష్మి నారాయణ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## రమేష్ నాయక్ ని సన్మానించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ నవంబర్ 25 ( పామిడి )రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ సభ్యులు, రామావత్ రమేష్ నాయక్, మాట్లాడుతూ మునుపెనుడు లేని విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో గిరిజనులను గుర్తించి ఇటు మండలం అటు జిల్లా కాకుండా రాష్ట్రస్థాయిలో నన్ను గుర్తించినందుకు స్థానిక శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కి అదేవిధంగా పామిడి మండలం ఇంచార్జ్ ఈశ్వర్ కి అలాగే పామిడి మండల సమన్వయకర్త ఆర్ఆర్ రమేష్ కి నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను ఇంతటి అవకాశం కల్పించిన మా పాళ్యం తాండ గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని మరొక్కసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి ఇవే నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## కార్తీక మాసం సందర్భంగా జరిగిన వడ్డెర వనభోజనాల్లో పాల్గొన్న చదలవాడ, కొమెర

జనసముద్రంన్యూస్, నవంబర్ 25, మాచర్ల.

నరసరావుపేట నియోజకవర్గం కోటప్పకొండ లోజరిగినకార్తీక మాసం వడ్డెర వనభోజనాల కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపిఅధ్యక్షుడు కొమెర దుర్గారావు పాల్గొన్నారు. ఆయన తో పాటు కొమెర అనంత రాములు, కొమెర శ్రీను,కొమెర సాంబ, బత్తుల కుమార్, చల్లా హరిబాబు, దేరంగుల పెదదాసరయ్య,ఉప్పుతోళ దుర్గారావు,చల్లా వంశీ ఈ కార్తీక వన భోజనాల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్స రావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు హాజరవ్వటం విశేషం.



## శస్త్ర చికిత్స చేయించుకున్న టిడిపి సీనియర్ నేత సుంకవల్లి బ్రహ్మయ్యనుపరామర్శించిన టిడిపి నేతలు

(జనసముద్రంన్యూస్ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) రామన్నగూడెం పంచాయతి , నవంబర్ 25: గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం పంచాయతీ దేవినేనివారిగూడెం గ్రామం లో స్థానికులు రామన్నగూడెం కొఆపరేటివ్ సొసైటి (పిఏసిఎస్) మాజి అధ్యక్షులు , ద్వారకాతిరుమల మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు సుంకవల్లి బ్రహ్మయ్య ఇటివల హైదరాబాద్ లో చేతికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు ఇంటి వద్దనే బెడ్ రెస్ట్ తీసుకుంటున్నారు. ఆ విషయం తెలిసి బ్రహ్మయ్య స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న సత్యసాయి ట్రస్ట్ కో ఆర్డినేటర్ చెలికాని సోంబాబు , మరియు ద్వారకాతిరుమల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు దొప్పసాని సిద్దిరాజు , కూరాకుల బుజ్జి , కూనపాము రామారావు , వాసిరెడ్డి రామకృష్ణ , ముళ్లపూడి శ్రీను , గుణ్ణం రవికుమార్ , సుంకవల్లి హరిబాబు , పొనుకుమాటి శ్రీ సంధ్య , కొత్తపల్లి సుబ్బారావు జొన్నకూటి చిరంజీవి , ఆదూరి బాలకృష్ణ , అన్నే నానాజి , ముంగమూరి గని , తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



## ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన అంగన్వాడీ వర్కర్స్

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ద్వారకా తిరుమల, నవంబర్ 25: ద్వారకా తిరుమల మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బందిని నిలుపుదల చేయాలని ద్వారకాతిరుమల ఎంపీడీవో కి వినతి పత్రం అందించిన అంగన్వాడీ సిబ్బంది కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతినెల అంగన్వాడి సిబ్బందిని పింఛన్ పంపిణీ కార్యక్రమంలో నెల రోజులు వినియోగిస్తామని చెప్పి సుమారుగా ఐదు నెలలు కావచ్చునా పింఛన్ కి పంపిణీకి పోవడంపై తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్న అంగన్వాడీ సిబ్బంది మా యొక్క ఇబ్బంది గుర్తించాలని ప్రతినెలా పింఛన్ పంపిణీ కార్యక్రమం లో అంగన్వాడి వర్కర్స్ ను నిలుపుదల చేయాలని వారు కోరుకుంటున్నారు



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్

జనసముద్రం న్యూస్ నవంబర్ 25 ( పామిడి )

గుంతకల్లు మండలం పరిధిలోని బుగ్గ సంగాల గ్రామం నందు వేలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి దేవస్థాన%శీ% నందు సోమవారం రోజున గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ మరియు రామగౌని కుటుంబ సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్ సోదరులు తెదేపా సీనియర్ నాయకులు హరినాథ్ గౌడ్, రాణా ప్రతాప్ గౌడ్,వారి తల్లిదండ్రులు అయిన కీర్తిశేషులు గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్ రామచంద్ర గౌడ్ మరియు కీ "శే "ఆదెమ్మ పేరు పైన కార్తీక మాసం 4వ సోమవారం సందర్బంగా అన్నదాన కార్యక్రమం చేయించడం జరిగింది.ఆర్. జితేంద్ర గౌడ్ ఆయన సతీమణి సుమిత్రమ్మ కు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలకడం జరిగింది.ఆ సంగమేశ్వరుడిని దర్శించుకుని,పండితుల మధ్య జితేంద్ర గౌడ్ దంపతులు ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.అనంతరం ఆలయానికి తరలివచ్చిన భక్తాదులకు జితేంద్ర గౌడ్,వారి దంపతులు స్వయాన వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గుంతకల్లు మండలం మరియు బుగ్గ సంగాల గ్రామ తెదేపా శ్రేణులు, పరిసర ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు జీవనభృతి ఇవ్వాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 25

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవన భృతి కింద వ్యవసాయ కూలీలకు 12000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బయ్యారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్ ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్- మాస్ లైన్ (ప్రజాపందా)మండల కార్యదర్శి బిల్ల కంటి సూర్యం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఆరు గ్యారంటీలో భాగంగా వ్యవసాయ కూలీలకు జీవన భృతికి ఏడాదికి 12000 ఇస్తానని హామీ ఇచ్చి 10 నెలలు గడుస్తున్న నేటికీ అమలు చేయడం లేదని అన్నారు. దేశంలో 60 శాతం మంది వ్యవసాయ కార్మికులు వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నారని ఇందులో 85 శాతం మంది చిన్న సన్నకారు రైతులు ఉన్నారని మొత్తం రైతులలో 50% పైగా వ్యవసాయ కూలే ఉన్నారని అన్నారు వీరికి ఏడాది పొడుగునా వ్యవసాయంలో పని దొరకడం లేదన్నారు పని దొరికిన దినాల్లో తక్కువ ఆదాయం వస్తుందని వీరికి విద్యా వైద్యం లేక తల దాచుకోవడానికి గూడు లేక జంతువుల మాదిరిగా బతుకుతున్నారని అన్నారు పౌష్టికాహారం లేక పుట్టిన పిల్లలు తగినంత బరువు లేక శరీరంలో కావాల్సినంత రక్తం లేని 55% మహిళల్లో వ్యవసాయ కూలీ మహిళలే అత్యధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు పని దొరకక పిల్లలు వదిలేసి పట్టణాలకు వలస పోయి అడ్డ కూలీలుగా చాకిరి చేసి బుక్కెడు మెతుకులు కోసం పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు వీరికి కనీసం రక్షణ కల్పించే చట్టాలు లేక జీవిత బీమా పథకాలు లేవన్నారు దశాబ్దాలుగా ఎన్నికలు వచ్చినప్పుడు హామీలు ఇచ్చి తదానంతరం ఇచ్చిన హామీలను తుంగలో దొక్కడం మోసం చేయడం పాలక రాజకీయ పార్టీలకు




పరిపాటిగా మారిందని అన్నారు మార్కెట్ ధరల ప్రకారమే ఒక కుటుంబం జీవించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసుల లెక్క ప్రకారం నెలకు 26000 కావాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు ఈ లెక్కన తెలంగాణలో 60 లక్షల మంది వ్యవసాయ కూలీలు బ్రతకడానికి నెలకు 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ ఆదాయం సమకూర్చే శక్తి మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఉందని అన్నారు కానీ ఈ ప్రభుత్వాలు వేల, లక్షల కోట్ల ఆస్తులు కలిగిన సంపన్నులకు రుణాలు మాఫీ చేసి ఇతర రాయితీలు ఇస్తున్నారు కానీ కష్టించి పనిచేసే కూలీలకు మాత్రం ఇవ్వడానికి వీరికి చేతులు రావడంలేదని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం కై వ్యవసాయ కార్మికులు ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల్ నాయకులు పూజల లచ్చయ్య వ్యవసాయ కార్మికులు జల్లి వెంకన్న కృష్ణ వెంకటరెడ్డి శ్రీను పాల్గొన్నారు

## ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తికి జైలుశిక్ష.

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: నవంబర్ 25: యువతిని ప్రేమపేరుతో నమ్మించి శారీరకంగా వాడుకొని పెండ్లికి నిరాకరించి మోసం చేసిన వ్యక్తికి లక్షెట్టిపేట న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ రెండు సంవత్సరాల జైలు శిక్ష, 1500 రూపాయల జరిమాన విధించిందిని ఎస్సై సతీష్ తెలిపారు. సోమవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర బోర్ ప్రాంతానికి చెందిన ఎట్టం అరుణ్ అనే నిందితుడు దొడేపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళను ప్రేమిస్తున్నానని పేల్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి శారీరకంగా వాడుకొని పెళ్లికి నిరాకరించగా బాధితురాలు తేదీ 01-11-2017 రోజున లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్సై సమ్మయ్య కేసు నమోదు చేసుకొని నిందితున్ని కోర్టులో హాజరుపర్చడం జరిగిందన్నారు.కోర్ట్ కానిస్టేబుల్ వేణు, లైసెనింగ్ అఫిసర్ గులాం దస్తగిరిలు సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్ ఉల్లం, సమక్షంలో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ విచారణ జరిపి నిందితునికి శిక్ష ఖరారు చేయడం జరిగిందని తెలిపారు.



## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు హాజరుకావాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానం

లక్కీరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 25:-

లక్కిరెడ్డిపల్లె మండలం, దప్పేపల్లి గ్రామంలో డిసెంబర్ మొదటి వారంలో జరిగే మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు హాజరుకావాలని క్రికెట్ అసోసియేషన్ సభ్యులు సోమవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులను కోరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... మండల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ ఫోటోలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ పోటీలకు తప్పకుండా హాజరవుతానని ఆయన తెలిపారు.



## జన్నారం లో అంగరంగ వైభవంగా శ్రీదేవి, భూదేవి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 25, (జన సముద్రం న్యూస్) శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జన్నారం మండలం, పోనకల్ గ్రామ పరిధి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ, వేద పండితులు ధనుష్ హరిదాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం భూదేవి శ్రీదేవి కళ్యాణ మహోత్సవానికి గ్రామంలోని భక్తులు ప్రజలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు, ఆదివారం ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉన్న విగ్రహాలను గోదావరికి తీసుకెళ్లి, పుణ్య స్నానాలు జరిపించి, భక్తిశ్రద్ధలతో ఆలయంలోకి తీసుకువచ్చారు. వెంకటేశ్వర స్వామికి అభిషేకం, ఉత్సవమూర్తుల పంచ మృతుల అభిషేకం, ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాద విస్తరణ గ్రామ భక్తులు మధ్యలో వేద పండితులు విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. కార్తిక మాసం చివరి సోమవారం ఉదయం 11 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం గ్రామ ప్రజల, భక్తులు ఆలయానికి విచ్చేసి అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవం వేద పండితులు నిర్వహించి, కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామివారి కృప ను భక్తులు తీసుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కన సువిశాలమైన మైదానంలో ఆలయ కమిటీ చైర్మన్ రాచ పద్మ-కిషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక మాసం పచ్చని పట్టా భూమేశ్వరాయ అన్నదానం రుద్రాభిషేకం గణపతి హెూమ కుంకుమా అర్చన ప్రత్యేక పూజలు చైర్మన్ కొల్లూరి రాజు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీ పచ్చల కట్ట చండి సోమేశ్వరాలయ లో ఈరోజు స్వామివారికి ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఉదయం 4 గంటలకు మహన్యాస రుద్రాభిషేకం, గణపతి హెూమం, అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష స్వాములు, శివదీక్ష స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామివారికి నిత్యాభిషేకాలు చేయడం జరిగింది. ఉదయం 11:30 నిమిషాలకు స్వామివారికి అన్న పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు మహా అన్న ప్రసాద దాతలు తర్వాయి నర్సింగరావు, సంధ్యారాణి, బింగి రాముగౌడ్,. మంజుల, విజయలక్ష్మి బింగి రఘు విజయలక్ష్మి, గాయత్రి కిరణ్ పవన్ గారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాల్య స్వాతి నాగరాజు, సోమ రవీందర్ రెడ్డి, నరాల జంగయ్య, కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, కోళ్ల గంగాధర్ దుర్గాభవాని, పట్టణ ప్రముఖులు డాకురి ప్రకాష్, గ్యాస్ చిన్న, దర్గాయి దేవేందర్, ఆలయ పూజారులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ, పుట్టపాక భీష్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి: భువనగిరి మండలంలో నిర్వహించబడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన నిమిత్తం జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు ,కేంద్ర పరిశీలకులు శ్రీ.అర్.టి.రవిచంద్ర , శ్రీ .గంగాధర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ,ఎన్. శోభారాణి ముఖ్య కార్యనిర్వహణాధికారి , శ్రీ. సామ్యుల్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు మండలంలో సర్వేకు సంబంధించిన సర్వే పూర్తి కాబడిన ఫారములు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న సర్వే డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని సిద్ధార్థ ఐటిఐ కళాశాలలో ఎన్యుమరేటర్ సమక్షంలో జరుగుతున్న డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు . సర్వే డాటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితమైనటువంటి సమాచారం నమోదు అయ్యే విధంగా ఎన్యుమరేటర్లు డాటా ఎంట్రీ ఆపరేటర్ తో దగ్గర ఉండి నమోదు చేయించాలి.డాటా ఎంట్రీ తర్వాత రివ్యూ ద్వారా పూర్తిస్థాయిలో ఎలాంటి దోషాలు లేవని నిర్ధారించుకున్న తదుపరి ఫైనల్ సబ్మిషన్ చేయాలి అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఎన్యుమరేటర్,లు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు మండల స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అందరు సద్వినియోగం చేసుకోవాలి

### -బీబీనగర్ ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఈనెల తొమ్మిదవ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఇట్టి సర్వే సుమారుగా 98 శాతం పూర్తి అయింది.ఇందులో భాగంగా మండలంలోని గ్రామపంచాయతీలలో,ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా,అదేవిధంగా మీరు అందుబాటులో లేకపోవడం లేదా మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100% నమోదు కొరకు అందరు కూడా సహకరించగలరు.ఇందులో భాగంగా మిగిలిన కుటుంబాలు ఎవరైనా ఉంటే 26/11/2024 వరకు మాత్రమే సమయం కలదు.కావున దయచేసి మీ సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి లేదా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నోడల్ అధికారి/మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం పర్యవేక్షకుడి ఫోన్ నంబర్ 7331146017 ద్వారా లేదా ప్రత్యక్షంగా సంప్రదించి మీ కుటుంబాన్ని ఇట్టి సర్వేలో నమోదు చేయించుకోవాల్సిందిగా ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి కోరారు.



## ఉల్లంపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ.

### చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని పిలుపు

కరీంనగర్ జిల్లా ఇంఛార్జి..చిగురుమామిడి మండలం..25:(జన సముద్రం న్యూస్)ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్,సభ్యులచే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యతోపాటు,ఆటలల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే శారీరక,మానసిక పటుత్వం ఎక్కువని నచ్చిన ఆటలల్లో రాణించి మన పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్త కైలాసం,కొత్త తిరుపతి,జనవేని అనిల్,సయ్యద్ షరీఫ్, కానవేని శివకుమార్,కోల జీవన్,జెరిపోతుల ప్రవీణ్,చీమూర్తి మల్లయ్య,రావుల రవీందర్,పత్తెం తిరుపతి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చీమూర్తి విజయలక్ష్మి,పాఠశాల మాజీ చైర్ పర్సన్ సుదగోని,అనిత,ఇరుపాఠశాలల ప్రాధానోపాధ్యా యులు సాదిఖ్ మసర్రత్ అలి,శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు కాళిదాసు,రాచెల్ ఎలియాస్, కరుణాకర్, రాజు, బండి రాజ్ కుమార్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సిబ్బంది కొరకు తెలంగాణ వికలాంగుల

### కమిషనర్ శైలజ కి వినతి పత్రం ఇచ్చిన మేకల అశోక్ కుమార్ ముదిరాజ్

జనసముద్రం న్యూస్ నవంబర్ 25 శేరిలింగంపల్లి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం యందు దివ్యాంగుల సెక్షన్ ఆఫీస్ లో దివ్యాంగుల పై పనిచేయుటకు తగిన సిబ్బంది లేక పోవడం వలన దివ్యాంగులు అనేక సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారని పనుల కోసం అంత దూరం వెళ్లినప్పటికీ సిబ్బంది లేకపోవడంతో ఎలాంటి సమాచారం ఇచ్చే వాళ్ళు లేక దివ్యాంగులకు సంబంధించి ఎలాంటి పనులు జరగడంలేదని దివ్యాంగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా తగిన సిబ్బందిని ఏర్పాటుచేసి దివ్యాంగుల సమస్యలు తీరేలా చూడాలని తెలంగాణ వికలాంగుల కమిషనర్ శైలజ కి వినతి పత్రం ఇచ్చిన మేకల అశోక్ కుమార్ ముదిరాజ్తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు






## బీబీనగర్ మండలం మొబైల్ అసోసియేషన్ ప్రారంభోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో బీబీనగర్ మొబైల్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ గావించి అవగాహన కార్యక్రమం సభను నిర్వహించారు.ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మొబైల్ టెక్నీషియన్స్ మొబైల్ షాప్స్ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకొని ఆ సంఘాన్ని ప్రతిష్టపరుస్తూ వచ్చేటువంటి కస్టమర్లకు నాణ్యమైన వస్తువులను నాణ్యమైన సర్వీసును ఇవ్వాలని చదువు రానివారు కూడా ఆండ్రాయిడ్ మొబైలు వాడకం పట్ల ఎలాంటి లింకులు ఓపెన్ చేసి ఆర్థిక నష్టం జరగకూడదని సంఘ మొబైల్ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సయ్యద్ జానీ బాయ్ తో పాటు జిల్లా కార్యవర్గం,ఘట్కేసర్ మండల కార్యవర్గం కూడా,భూధాన్ పోచంపల్లి కార్యవర్గం కూడా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఇక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ పాల్గొన్నారు.అతిథులుగా నాయకులు గోలి పింగల్ రెడ్డి,బొక్క జైపాల్ రెడ్డి,ఈసారపు అచ్చయ్య గౌడ్ చెరుకు అచ్చయ్య గౌడ్,పొట్టోల శ్యామ్ గౌడ్,గోలి నరేందర్ రెడ్డి,మల్లగారి శ్రీనివాస్,రాచమల్ల శ్రీనివాస్,కడెం రాజేష్ బాబు, సుదర్శన్,ప్రజానాయకుడు శ్రీనివాస్,పలుగుల శ్రీనివాస్,సంతోష్ నాయక్, మండల మొబైల్ సంఘం అధ్యక్షులు ధీరావత్ సాగర్,ఉపాధ్యక్షులు ప్రవీణ్,ప్రధాన కార్య దర్శి ఆముద నిరంజన్,కోశాధికారి శ్రీకాంత్,అడ్వైజర్ శ్రీనివాస్,అడ్వైజర్స్ భానుక ఆంజనేయులు, దేనిక రఘు,బిలాల్,ఎడిచర్ల శంకర్,కడెం ప్రశాంత్,సికిందర్,కడెం శివశంకర్,సాయికుమార్, దీపూ,లక్ష్మణ్,దిలిప్,రవి,నవీన్,సంకూరి సాయిరాం,బాలరాజు, శ్రీనివాస్,యూనియన్ సభ్యులు్ ప్రజలు పాల్గోన్నారు.అతిథులు చెప్పిన సూచనలు పాటించి ప్రజలను చైతన్య పరిచారు.

# రాత పరీక్ష లేకుండా ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలి

### జెసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఏఎన్ఎంల ధర్నా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 25

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఎన్ఎంలు ధర్నా వైద్య, ఆరోగ్య శాఖలో 2000వ సంవత్సరం నుండి పని చేస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఎలాంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులరైజేషన్ చేయాలని టియన్జీఓ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి కె.ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మెడికల్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు కావేటి మంగమ్మ, ఏఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు డి.జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ (జెఎసి) ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని ఏఎన్ఎంలు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దశలవారీగా అనేక పోరాటాలు నిర్వహించిన క్రమంలో అధికారులు హామీలు ఇస్తూ తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె సందర్భంగా గత సంవత్సరం సెప్టెంబర్ 2న ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కమిటీ వేసి, నివేదిక అందజేయాలని మెమో జారీ చేసిందని తెలిపారు. సంవత్సరం గడుస్తున్నా కమిటి ఇప్పటి వరకు ఏఎన్ఎం సంఘాలతో సమావేశం జరుపలేదని, ఏలాంటీ నివేదిక ప్రభుత్వానికి ఇవ్వకపోయినా ప్రభుత్వం ఏకపక్షంగా డిసెంబర్ 29న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించిందని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని వెంటనే రాత పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని,



కనీస వేతనం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వయోపరిమితి ఎత్తివేయాలని, సర్వీసు వెయిటేజ్ మార్కులు 50 కలపాలని, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్లు, పోస్టులు పెంచాలని, ప్రతినెల సబ్ సెంటర్ల కిరాయిలు, వ్యాక్సిన్ క్యారియర్ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఓ.రామకృష్ణ, పురుషోత్తం, కెవి రాజు, ఏఎన్ఎంలు నసీమా బేగం, సువర్ణ, పార్వతి, వనిత, సుమలత, సరిత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించాలి:: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్.25

మహబూబాబాద్ జిల్లా కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాల నిర్వహణ లో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి కార్యలయం లో వైద్యాధికారులకు, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్, లేప్రసి నోడల్ సూపర్వైజర్స్ ల తో జరిపిన సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. డిసెంబర్ 2 వ తేది నుండి 15 వ తేది వరకు నిర్వహిచే కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమములో ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని అన్నారు. అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపైన సమీక్ష నిర్వహిస్తు గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలు ప్రసవానంతరము ఆశా కార్యకర్తలతో పాటు గృహ సందర్శన చేసి ఫాలోఅప్ చేయాలని, స్త్రీలకు సంబంధిచిన రుగ్మతలు ఏమైనా ఉంటే వాటిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి గాని రిఫర్ చేయాల్సిందిగా



తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మి నారాయణ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య, యెల్లయ్య, వనకర్,లవరం, ఆరోగ్య విద్యా బోదకులు, రాజు, గీత, పురుషోత్తమ్,శారధ, సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ, ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ మంగమ్మ, వైద్యాధికారులు, లేప్రసి నోడల్ సూపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రంఆకస్మిక తనిఖీలు జిల్లా కలెక్టర్

### అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 25

మహబూబాబాద్ జిల్లాలో పలు మండలాలు ఆకస్మికతనికి చేసినజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రం, జామండ్లపల్లి, ఆశ్రమ హై స్కూల్ బాలికలు, ముత్యాలమ్మగూడెం, టీజీ డబ్ల్యూ ఆర్ఇఐఈఎస్, లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారుఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు, పిల్లలకు స్వచ్ఛమైన రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం



లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల యొక్క వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి,వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు, ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు, వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రిన్సిపల్లు ,ఆర్ సి ఓ లు, నిత్యం గమనిస్తూ ఉండాలని, ప్రత్యేక అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు,కురవి మండల ప్రత్యేక అధికారి నరసింహస్వామి, కేజీ విబి, మోడల్ హై స్కూల్ నేరెడ, డోర్నకల్ ప్రత్యేక అధికారి నరసింహమూర్తి, డోర్నకల్లో వసతి గృహాలను పాఠశాలలను తనిఖీ చేశారు, ప్రత్యేక అధికారులు వసతి గృహాల నిర్వహణపై నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ ప్రభుత్వ సూచనల ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు,

## లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాలో పాల్గొని ప్రసంగించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.. కేటీర్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 25మహబూబాబాద్ పట్టణ ఎమ్మార్వో సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ మహాధర్నా లోకేటీఆర్ మాట్లాడుతూ14 ఏళ్ల కిందట ఇదే మానుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైంది.మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైంది.అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్లో లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలి.అక్కడ ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు.వారి భూములను తీసుకుంటామని చెబుతే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారు.9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రి కి సమయం లేదు.కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు. కనీసం 28 పైసలు కూడా తేలేదు.సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారు.మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే మరొకలా ఉండేది ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోడీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారు.రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుంది. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు.సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుంది.మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే...లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారు.కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు



రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తాం.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కుకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెబుతున్నా.ఎవనీ కోసం ఫార్మా విలేజ్? తన అల్లుడి కోసం పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడు.ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదు.మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుంది.వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా?ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలి.కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు టైమ్ వస్తుండేనా, రైతు బీమా వచ్చిందా, 24 గంటలు కరెంట్ వస్తుండేనా?రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొట్టిండు. పింఛన్ పెంచలేదు. బోనస్ బోగస్ అయ్యింది. ఆడబిడ్డలకు మహాలక్ష్మి స్కీం వచ్చిందా?మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారు.వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారు.నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారు. నేను డీజీపీ, ఎస్పీ ని అడుగుతున్నా: రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు?కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా?కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడతామా? మేము కేసీఆర్ తయారు చేసిన దళం. భయపడే ప్రసక్తే లేదు.మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసు. మనుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చింది.ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నాం.వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారు. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోంది.

## దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.25,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రం యూత్ కాంగ్రెస్ నాయకుడు కొత్తపల్లి సందీప్ తండ్రి కొత్తపల్లి కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి యొక్క దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ సంధిగారి బస్వయ్య,మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,నాయకులు అమృతం శివకుమార్, యూత్ కాంగ్రెస్ బీబీనగర్ పట్టణ అధ్యక్షులు ఉప్పాలంచి శ్రీకాంత్,రాంపల్లి కుమార్,ఒగ్గు నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,సహారాయూత్సభ్యులు,తదితరులుపాల్గొనడం జరిగింది.

## డిజిపి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర స్థాయి రివార్డ్ అవార్డు అందుకున్న బయ్యారం ఎస్సై తిరుపతి ని సన్మానించిన దళితరత్న కోండ్ర ఎల్లయ్య




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 25
మహబూబాబాద్ జిల్లా పోలీసులు పోలీస్ శాఖ కే వన్నె తెచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర స్థాయి రివార్డ్ అందుకున్న బయ్యారంఎస్ఐతిరుపతి ని ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై ని ఘనంగా సన్మానించి బొకే అందజేసి షాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించినారు.
ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్య మాట్లాడుతూ.
మహబూబాబాద్ జిల్లా పోలీసులు జిల్లాకే వన్నె తెచ్చే విధంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు వివిధ రకాల సేవలను అందిస్తూ. జిల్లా ప్రజల మన్నలను పొందడమే కాక ప్రజలను మత్తులో పీడి స్తున్నటువంటి గంజాయి నిర్మూలనే జిల్లాకు ఒక మార్కు సంపాదించి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారులు అయిన మహబూబాబాద్ రూరల్ సీఐ నరసయ్య మరిపెడ ఎస్సై సతీష్ బయ్యారం ఎస్సై తిరుపతి తెలంగాణ రాష్ట్ర ప్రజలు, ప్రజా ప్రతినిధులు గర్వపడే విధంగా అత్యధిక కన్విక్షన్ రేట్ గా మన మహబూబాబాద్ జిల్లా గంజాయి కేసులో 39 మందికి శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకొని స్వయంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి. జితెందర్ చే ప్రశంసా అవార్డు తెచ్చుకొని మహబూబాబాద్ జిల్లాలో ఎక్కువ శాతం మత్తు పదార్థం అయిన గంజాయి కేసులో మహబూబాబాద్ జిల్లా పోలీసులకు రివార్డు రావడం అభినందనీయమని భవిష్యత్తులో మరెన్నో రివార్డులు తీసుకొని జిల్లాకే వన్నె తెస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, మహజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్. రాధ, ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు కుక్కల సుధారాణి, దేవి ఉపేందర్, సందీప్,బానోత్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ త్రీ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో త్రీ లింగేశ్వర స్వామి దేవాలయం ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ సర్పంచుల అధ్యక్షతన కమిటీ వేయడం జరిగినది అట్టి కమిటీ కి గౌరవ అధ్యక్షులుగా మాజీ సర్పంచులు ఓరుగంటి నాగయ్య గౌడ్ బొమ్మరపు సురేష్,అధ్యక్షులు ర్యకల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా -వరుగంటి వేణు పండుగ కిరణ్ బొమ్మారపు బాలరాజ్ ఓరుగంటి అఖిల్ గౌడ్,ప్రధాన కార్యదర్శి - వరుగంటి రమేష్ గౌడ్ ,కోశాధికారి - రాంపలి అరుణ్ గంజి సందీప్,సహాయ కార్యదర్శి - వరుగంటి సుధీర్ గౌడ్ రాంపల్లి అనిల్ ,సలహాదారులు వరుగంటి కృష్ణ రాంపల్లి అజయ్ బింగి పాండు రాంపల్లి నాగరాజు గుండ్లపల్లి భరత్ ఓరుగంటి సాయి కొంపల్లి ప్రసాద్ ఎన్నికయ్యారు వీరు పార్టీలకు అతీతంగా గ్రామ రీలింగేశ్వర స్వామి దేవాలయాల అన్ని విధాల అభివృద్ధి చేయుటకు మనస్ఫూర్తిగా ఇట్టి కమిటీలో చేరినారు .

## నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:-ఎమ్మెల్సీ అభ్య ర్థి జనార్ధన్



జనసముద్రం న్యూస్,నవంబర్ 25:
కోహెడ (కోహెడ ప్రసాదరావు)
పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే శాసనమండలిలో లక్షల మంది నిరుద్యోగుల గొంతుకనై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నాంతబాద్ జనార్దన్ అన్నారు.
మండలంలోని రాంచంద్రపూర్ గ్రామంలో పలువురు పట్ట బద్రులు, విద్యార్థులును కలిశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ గా గెలిపిస్తే పట్ట బద్రుల శ్రేయస్సు కోసం ప్రతి పట్ట బద్రునికీ బిమా సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ప్రైవేట్ ఉద్యోగస్తులుకు ఉద్యోగ బాధ్యత కల్పించే విధంగా కృషి చేస్తానని జివో 29 మరియు జివో 317 రద్దు కోసం శాసనమండలి లో ప్రశ్నించడానికి ముందు ఉంటానాని తెలిపారు.
నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం కోసం పనిచేస్తానని యువత రాజకీయాల్లోకి రావాలని ధృడ సంకల్పాన్ని ఫట్ట బద్ధులందరు మొదటి ప్రాధాన్యత ఓటును వేయలాని విజ్ఞప్తిచేస్తూ పట్ట బద్రుల తనని ఆశ్విరిందచాలని కోరారు.

## ఎమ్మెల్యేను, మాలల సింహగర్జనకు రావాలని ఆహ్వానం



ఖానాపూర్ నియోజకవర్గం,
నవంబర్ 25, (జనసముద్రం న్యూస్):
డిసెంబర్ ఒకటిన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మాలల ఆధ్వర్యంలో తలపెట్టిన మాలల సింహగర్జన భారీ బహిరంగ సభకు రావాలని ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ ను ఉట్నూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మల్ జిల్లా, ఖానాపూర్ మండల మాల సంఘం నాయకులు కలిసి ఆహ్వానం అందించారు. సోమవారం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు మాల సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీకి "వైకుంఠరథం" అందచేసిన ఇప్పనపల్లి చారిటేబుల్ ఫౌండేషన్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తేది 25.11.2024 రోజున గుర్రం నీరజ, చైర్పర్సన్ మరియుమున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు ఆధ్వర్యములో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సమక్షములో ఇప్పనపల్లి చారిటేబుల్ ఫౌండేషన్, చొప్పదండి గారి సౌజన్యంతో కీ.శే. ఇప్పనపల్లి శంకరమ్మ గారి జ్ఞాపకార్థము చొప్పదండి మున్సిపల్ కార్యాలయమునకు వైకుంఠరథంను అందజేసినారు. ఇట్టి కార్యక్రమములో వైస్ చైర్పర్సన్ ఇప్పనల్లి విజయలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు 1వ వార్డు కొట్టె ఆశోక్ మరియు తహశీల్దార్ సవీన్ కుమార్, సన్ఇన్స్పెక్టర్ జి. అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, గుర్రం భూంరెడ్డి, దండె క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమైన ఇవ్వాలి లేదా ఓపెన్ మార్కెట్ ధరన్న చెల్లించాలి

### – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్




యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్,నవంబర్.25,
భూధాన్ పోచంపల్లి మండలంలోని 10 గ్రామాల్లోని 229 ఎకరాల సాగు భూమిలో నిర్మాణం చేస్తున్న గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి లేదా ఓపెన్ మార్కెట్లో ఉన్న ధరన్న ప్రభుత్వం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.
సోమవారం పోచంపల్లి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతనజరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అనేక వందల సంవత్సరాల నుండి భూమిని నమ్ముకుని జీవిస్తున్న భూదాన్ పోచంపల్లి పరిధిలోని వివిధ గ్రామాల రైతులు రోడ్డు పేరుతో వ్యవసాయ పంట పొలాలను ప్రభుత్వం గుంజుకోవడం చాలా దారుణమని అన్నారు.అనేకమంది రైతులు వ్యవసాయం చేసి తమ కుటుంబాలను పోషించుకుంటూ తమ పిల్లలను చదివిస్తున్నారని అలాంటి వ్యవసాయ భూములు రోడ్డులో పోతే వారు ఏం చేసుకొని బతకాలని,తమకుటుంబాలనుఎట్లాపోషించుకోవాల ని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బహిరంగ మార్కెట్లో ఒక ఎకరం భూమి కోటి నుంచి మూడు కోట్ల రూపాయల వరకు ధర పలుకుతుందని ప్రభుత్వం మాత్రం ప్రాంతంలో ఎకరాకు 7.5 లక్షలు మాత్రమే ప్రభుత్వ రేటు ఉందని చెప్పడం ఎట్లా కరెక్ట్ అని అన్నారు.ప్రభుత్వం ఒక దిక్కు భూదాన్ పోచంపల్లి మండలం గ్రీన్ బెల్ట్ అని వ్యవసాయానికి ముఖ్యమైన ప్రాంతమని చెబుతూ మరోవైపు భూములను రోడ్ల పేరుతో కాలువల పేరుతో ప్రాజెక్టుల పేరుతో రైతుల నుండి బలవంతంగా తీసుకోవడం ఎట్లా కరెక్ట్ అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతాంగానికి భూమికి బదులు భూమన్న లేదంటే బహిరంగ మార్కెట్లో ఎకరానికి ఏ రేట్ అయితే ఉంటుందో ఆ రేటును చెల్లించాలని లేకపోతే రైతాంగాన్ని సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడకుండా భూమికి బదులు భూమి వచ్చేవరకు సరైన నష్టపరిహారం చెల్లించే వరకు పోరాడాలని నర్సింహ పిలుపునిచ్చారు.అనంతరం భూములు కోల్పోతున్న పిల్లాయిపల్లి రైతులతో కలిసి మండల డిప్యూటీ తహశీల్దార్ కు మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మంచాలమధు,గూడూరుబుచ్చిరెడ్డి,మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య,నోముల కృష్ణారెడ్డి, బోయపల్లి పుష్పలత రైతులు,నాయకులు మల్లారెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసి ఏమీ లేదు:హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




(జనసముద్రం న్యూస్ కరీంనగర్)
హుజురాబాద్ నవంబర్ 25:
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో రైతులకు చేసేది ఏమీ లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను కౌశిక్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎంతసేపు టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసింది అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, ప్రజల సంక్షేమ కోసం అభివృద్ధి కోసం నాడు ప్రభుత్వం తాపత్రయపడిందని గుర్తు చేశారు. అలాగే ఆస్తులు కూడా ఎన్నో నిర్మించిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఉపయోగం లేదు అని మంత్రి పేర్కొనడాన్ని కౌశిక్ ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకుంటే లక్షలాది ఎకరాలకు సాగునీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు.
6 గ్యారంటీరా పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. మంత్రి పొన్నం తులం బంగారం, పింఛన్ల పెంపు వంటి వాటి ఊసు ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నించారు. ఏడాది కాంగ్రెస్ పార్టీ నిన్ను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వంపై పోరాటం చేస్తుంటే మంత్రికి కనిపించడం లేదా? అని అన్నారు. అందరూ రైతులకు రుణమాఫీ కాలేదని కొందరికి మాత్రమే జరిగిందని, దీనిపై గతంలో మంత్రి హరీష్ రావు కూడా సవాల్ చేశారని గుర్తు చేశారు. ఆరోగ్యానికి లో పేర్కొన్న రైతు భరోసా ఇక్కడికి పోయిందని ప్రశ్నించారు. యాసంగిలో నీరందక వేలాది ఎకరాల్లో పంటలు నిండిపోయిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కెసిఆర్ హయాంలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి గింజలు కొనుగోలు చేశారని, కరోనా కష్టకాలంలోనూ ధాన్యం కొనుగోలు చేశారని గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఎకరంలో కూడా పంట ఎండి పోలేదని 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చారని అన్నారు. రైతులను కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితిని, వ్యవసాయం పరిస్థితిని మార్చింది కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ వల్లే నేడు వ్యవసాయ భూముల ధరలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. శ్రీరామ్ సాగర్ ద్వారా గతంలో ఎప్పుడు నీళ్లు వస్తాయో ఎప్పుడు రావో తెలియని పరిస్థితి ఉండేదని, కానీ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతులు 3 పంటలు కూడా కొన్నిచోట్ల పండించారని అన్నారు. సాగునీటికి తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పోయింది అన్న బాధ పొన్నంకు కలుగుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పదేళ్లు ప్రతిపక్షంగా లేదా? కేవలం అబద్దాలతోనే కదా అధికారంలోకి వచ్చారు అని మండిపడ్డారు. ఇక కాంగ్రెస్ అబద్దాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఆయన అన్నారు. ఇకనైనా మంత్రి పొన్నం తప్పుడు ఆరోపణలు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పాలనకు సమాధి కట్టేందుకు రైతులంతా వెహికలతో ఎదురుచూస్తున్నారని కౌశిక్ అన్నారు.

## లోటస్ టెంపుల్ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట పట్టణంలోని లోటస్ టెంపుల్ 11వ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయంలోని శివాలయం,వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని,దేవతామూర్తులను దర్శించుకొని,అమ్మవారి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పాఠశాలకు మొక్కల బహుకరణ



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం
నవంబర్ 25 మెదక్ జిల్లా
చిన్న శంకరంపేట్ మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అక్బర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు 24 కొబ్బరి చెట్లను సోమవారం బహుకరించారు.పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. గతంలో కూడా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రశాంత్, శ్రీనివాస్ ,రజినీకాంత్, ప్రభాకర్, యాదగిరి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యం సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి ప్రాధాన్యత ఉంటుంది**
**కార్యకర్తల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
గంగాధర మండలం మధురానగర్ మాజీ సర్పంచ్ వేముల లావణ్య-అంజి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాడెం మల్లారెడ్డి, గంగాధర వేణు, తూము రవి ఎమ్మెల్యే సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాట్లాడుతు.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపునిస్తాము. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటాం. చొప్పదండి నియోజకవర్గంలో పార్టీ లోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి. కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, జాగిరపు శ్రీనివాసరెడ్డి, అట్ల శేఖర్రెడ్డి, తోట సంధ్య, పడితపల్లి కిషన్, కోల ప్రభాకర్, నాయకులు దాతు అంజి, పెంచాల చందు, పెరుక గవాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



జనసముద్రం న్యూస్ నవంబర్ 25 ,
చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా:
విద్యార్థులు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ఒక మొక్కను నాటాలి ప్రభుత్వ జూనియర్స్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ పిలుపునిచ్చారు సోమవారం కళాశాల ప్రాంగణంలో అధ్యాపకులు విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకుడు వేణుమాధవ్ విక్రమ్ ప్రణీతలు పాల్గొన్నారు

# రెండు లక్షల పైన రుణమాఫీకి ప్రభుత్వం చర్యలు

**- ఎవరికైనా ధాన్యం బోనస్ రాకపోతే చెప్పండి...**

**- రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్)

ప్రతిదీ రాజకీయంగా ఆలోచిస్తే ప్రజాస్వామ్యం మనుగడకే ప్రమాదం ఉంటుందని ఎవరికైనా ధాన్యం బోనస్ రూపాయలు 500 రాకపోతే చెప్పండి ఇప్పించే బాధ్యత తీసుకుంటానని ,రెండు లక్షల పైన రుణమాఫీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు .కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ముందుగా హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గూడూరి రాజేశ్వరి స్వామి రెడ్డి , వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి కమిటీ సభ్యుల చేత కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ అధికారి డి ప్రకాష్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ నూతన ప్రమాణ స్వీకారం చేసిన హుజురాబాద్ మార్కెట్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రలో రైతుల గురించి ఏమైనా నిర్ణయం తీసుకున్నారంటే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మొన్నటి వరకు పంట అంత కాళేశ్వరం వల్లే అన్నారని కాళేశ్వరం లేకున్నా ఎల్లంపల్లి నుండి పొదుపుగా నీరు వాడుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా రానీ పంట ఇప్పుడు వచ్చిందని దీనికి ప్రకృతి కూడా సహకరించిందన్నారు .రైతుల ధాన్యం తీసుకొని రైస్ మిల్లర్లు రూపాయలు 20,000వేల కోట్లు ప్రభుత్వ సొమ్ము వారి దగ్గర ఉందని, 20వేల కోట్ల బకాయిలు చెల్లించాలని చెప్పామన్నారు.జీరో



బ్యాలెన్స్ ఉన్న రైస్ మిల్లర్ల దగ్గరకు ధాన్యం పోతుందన్నారు .డి ఫాల్టర్లు ఉన్నారని ఇంకా ఎవరైనా ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి బకాయిలు చెల్లించాలన్నారు. ప్రతిపక్ష నేతలు కల్లాల వద్దకు వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడాలని సన్నవడ్లకు రూపాయలు 500 బోనస్ ఇస్తున్నామన్నారు రాష్ట్రంలో ఎవరికైనా రాకపోతే చెప్పండి అని మంత్రి సూచించారు. టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి మహారాష్ట్ర కి వందల కార్లలో పోయి కనీస పోటీ కూడా చేయకపోయారని టిఆర్ఎస్ నేతలను విమర్శించారు. కాంగ్రెస్ ఓడిపోయింది అంటున్నారు కాంగ్రెస్ ఓడిపోయింది అని సంతోషమా! మహారాష్ట్ర ఎన్నికలలో బీజేపీ గెలిచిందని సంతోష పడుతున్నారా టిఆర్ఎస్ నేతలు స్పష్టం చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లాగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు గత పార్లమెంట్ ఎన్నికల్లో వారికి బిజెపికి అండగా వ్యవహరించారు కనుకనే అందుకే టిఆర్ఎస్ ఒక్క సీటు కూడా సాధించలేకపోయారని పొన్నం ఎద్దేవాచేశారు...

**రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం...**

**ఒడితల ప్రణవ్**



రైతును రాజుగా చేయటమే తమ ప్రభుత్వ విధానమని రైతులకు నమ్మకం కలిగించే లా మార్కెట్ కమిటీ పని చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం నాడు హుజురాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇటీవల కేటీఆర్ చేసిన ట్వీట్ పై స్పందించారు. తాను ప్రజల పక్షాన పోరాడే వ్యక్తినని సకాలంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంచకుండా రిల్స్ చేస్తూ టైంపాస్ చేసే ఎమ్మెల్యే కు పేద ప్రజల కష్టాలు ఏం తెలుసని అన్నారు. ఇక్కడ పోటీ చేసి ఓడిపోయిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ చేత చెక్కులను టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఎలా పంపిణీ చేశారని ప్రశ్నించారు. తను ఓడిన పేద ప్రజల పక్షాన ఉంటానని తెలిపారు పార్టీ కోసం కష్టపడి ప్రతి ఒక్క కార్యకర్తకు తాను అండగా ఉంటానని ప్రణవ్ తెలిపారు

# రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**- టీఎస్ జేఏ మొదటి మహాసభలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన:రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**

జనసముద్రం న్యూస్ 25 హుజూర్నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో అన్ని యూనియన్లను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం నిర్వహించిన అసోసియేషన్ మొదటి మహాసభలో పాల్గొని మాట్లాడారు అన్ని జిల్లాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలన్నారు వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అక్రిడేషన్లు హెల్త్ కార్డులు పోలీసు భరోసా కార్డులు ఇవ్వాలన్నారు ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇంటి స్థలాలు లేదా పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని





డిమాండ్ చేశారు అదేవిధంగా ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలన్నారు ఇంకా జర్నలిస్టులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ పరిష్కరించాలని యాదగిరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి నాగబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఉద్దీన్ రాష్ట్ర కోశాధికారి కొరవి సతీష్ యాదవ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొట్టే నాగరాజు యాదవ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు చిలుకల చిరంజీవి రామకృష్ణారెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి సైదయ్య అదేవిధంగా జిల్లాల హుజూర్నగర్ నియోజకవర్గం టిఎస్జెఏ అధ్యక్షులు అల్వాల రవి గౌరవ సలహాదారులు బరిగెల వీరయ్య గౌరవ అధ్యక్షులు చిలుక సైదులు కోశాధికారి శంకర్ నాయక్ ఉపాధ్యక్షలు పల్లె సుధాకర్ నియోజకవర్గాల మండలాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## షిరిడి సాయి భక్త ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం

నవంబర్ 25 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).



షిరిడీ సాయిబాబా పై గత కొద్దికాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టేందుకు షిరిడీ సాయి భక్త ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చింతపల్లి సాయిబాబా దేవస్థానం చైర్మన్ మంచికంటి ధనంజయ తెలియజేశారు ఈ ఈ సందర్భంగా తెలంగాణా లోని అన్ని షిరిడీ సాయి మందిరాల నిర్వాహకుల సమావేశాన్ని హైదరాబాద్ వేదికగా 27 నవంబర్ 2024 బుధవారం ఉదయం 9 గంటలకు నాగోల్ లోని దేవకి కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసుకున్నాము. ఈ కార్యక్రమానికి శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ షిరిడీ సీఈఓ శ్రీ గోరక్ష గాడిల్కర్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారు. కావున తెలంగాణా లోని అన్ని షిరిడీ సాయిమందిర నిర్వాహకులను (చైర్మన్/ప్రెసిడెంట్, సెక్రెటరీ, ట్రెజరర్లు) ఈ మహా కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని మంచికంటి ధనంజయ తెలియజేశారు.

## ఉపాధ్యాయుల ప్రోత్సహంతో "చెకుముకి "పోటీ పరీక్షలో సత్తా చాటిన కంగ్టి ఉన్నత పాఠశాల విద్యార్థినులు



కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 25

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సోమవారం నాడు డివిజన్ స్థాయిలో " చెకుముకి " పోటీ పరీక్ష నిర్వహించారు.

ఈ పరీక్షలో సుమారు ఇరవై పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో కంగ్టి ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఇంగ్లీష్ మీడియం లో ముస్కాన్, శివానంద,మాహిన్, తెలుగు మీడియంలో పార్వతి,భాగ్య, తనూజ డివిజన్ స్థాయిలో రెండవ బహుమతి సాధించారు. ఈ పోటీ పరీక్ష ల నిర్వాహకులు డివిజన్ కన్వీనర్ రాములు రాథోడ్ ,జనరల్ సెక్రటరీ రవీందర్ బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ యాదవ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించి సత్తా చాటిన విద్యార్థినుల ను అభినందించారు.కంగ్టి పాఠశాల హెడ్మాస్టర్ వెంకట్రామ్ రెడ్డి ఉపాధ్యాయులు యశ్వంత్ , అంబాజి హాజరైనారు.

## జక్కుల జంగమ్మ మృతి బాధాకరం

**జక్కుల వెంకటయ్య ను పరామర్శించినబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి**



నవంబర్ 25 జనసముద్రంన్యూస్ చింతపల్లి

చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య తల్లి జక్కుల జంగమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం జంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.జంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జయిని విద్య సాగర్ రావు,సిమర్ల కృష్ణ యాదవ్, జక్కుల సత్తయ్య, జక్కుల కృష్ణయ్య,ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్,నవంబర్ 25 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తో రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో పాల్గొన్న అనంతరం తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ సర్వేతో సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన మొదలైన వివరాలతో పొందుపరచబడిన సమగ్ర సర్వే బుక్ లెట్ ద్వారా ప్రజలకు సంబంధించిన వివరాలను సేకరించి భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎంత మంది పేదలు ఉన్నారు, ఎంత మందికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి, ఇంకా ఎంత మందికి అందాల్సి ఉంది, అనర్హులు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు, రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేసేలా ఈ డేటాను ప్రభుత్వం వినియోగించుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలో ఈ డేటా ఆధారంగానే ఖరారు చేయనున్నారని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే చివరి దశలో ఉందని తెలిపారు. సమగ్ర సర్వేపై కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దని హితవు పలికారు

# నూతనంగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**- సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు**

**- చొప్పదండి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తాం:ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

గంగాధర మండలం ఉప్పరమల్యాలలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంస్కృతి సాంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయి.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ఈరోజుల్లో కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

చొప్పదండి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సహకారం అంద జేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు చేశారు.

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటాం అన్నారు.

ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, కురిక్యాల సింగిల్



విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర్ సింగ్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్, రుద్ర మల్లేషం, పెంచాల చందు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్యా, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వోద్నల యగ్నేష్, అట్లా శేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,మేర్గ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణిత ఫోరం ఎన్నిక



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 25

తెలంగాణ గణిత ఫోరం జన్నారం మండలం శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జన్నారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గణిత అధ్యాపకులు సమావేశమై నూతన శాఖను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కే.తిరుపతి, అధ్యక్షులుగా ఎస్. సదానందం, ప్రధాన కార్యదర్శిగా ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షులుగా రజిత రాణి, అంజన్న కోశాధికారిగా గోవర్ధన్ రెడ్డి, దేవ్ సింగ్, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రేపు దేశవ్యాప్త నిరసన



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 25

దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికారపు అశోక్ కోరారు. సోమవారం సాయంత్రం జన్నారం పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. దానికి నిరసనగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నామని, అందులో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

## ఘనంగా స్వామివారి కళ్యాణం



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 25

జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం దేవాలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, అమ్మ వార్ల మూల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆవరణలో వెంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు.

## కేటీఆర్ కి ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నేతలు



యాదాద్రి భువనగిరి జిల్లా

నవంబర్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం కొత్తగూడెం ఎక్స్ రోడ్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మహబూబాద్ మహాధర్నాకు బయలుదేరుతున్న సందర్భంగా మార్గమధ్యలో కేటీఆర్ కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్యగౌడ్,రవీంద్ర నాయక్,మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా,వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని మృతికి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం నవంబర్ 25 ఈ రోజు ఉదయం 8 గం.లకు లారీ ఢీ కొట్టడంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృత్యువాత పడ్డారు.వివరాలు ఇలా ఉన్నాయి.సంద్ర ఉపేందర్ రావు వయస్సు 40 సం.రాలు స్వగ్రామం బయ్యారం మండలం గంధంపల్లి కి చెందిన ఇతను గంగారం మండలం లోని మర్రిగూడెం పులసమ్ వారి గుంపు ఎమ్మిపి ఎస్స్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు రోజు లాగే ఈ రోజు తన ద్వి చక్ర వాహనం పై వెళ్తుండగా బావురుగొండ సమీపంలో మార్గ మధ్యంలో వెనక నుంచి వచ్చిన లారీ ఉపేందర్ రావు ను బలంగా ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మరణించాడు.కాగా ఇతనికి భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.ఇతని మృతికి నిరసన అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు.ప్రజా సంఘాల నాయకులు గంగారం మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇతని కుటుంబానికి యాబై లక్షల ఎక్షుగ్రెసియ ప్రకటించి ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రమాదానికి కారణం అయిన లారీ డ్రైవర్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం లో ఎటిఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యుటిఫ్. డీటిఫ్. పిఆర్తియు.ఏటిఫ్.టీపీటిఫ్.సంఘాల నాయకులు సువర్ణ పాక పాపారావు.కల్తీ కాంతారావు ముడిగా రాంచందర్.శ్రీనివాస్.సమ్మయ్య.మహేందర్.నాగేశ్వర్‌రావు.లక్ష్మి.నారాయణ.వెంకటేశ్వర్లు.ప్రశాంత్.సుజాత.లలితాదేవి .బుర్కా వెంకటయ్య.ఎమ్మార్ పీస్ గంగారం మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, నవంబర్ 25:-

మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు కోట యోహాను కుమారుడు రాజుకు ఇటీవల ఆపరేషన్ అయినందున, గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరు అయినది. అట్టి చెక్కును గ్రామ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారునకు అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరి కొరకు సిఫారస్ చేసిన పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గారావు వారికి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గత్తం బాలరాజు, కార్యదర్శి భూషి శివాజీ, గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, ఖమ్మంపాటి యోహన్, కమిటీ సభ్యులు కోటపర్తి సతీష్, సోమ శాంతయ్య, లింగాల అజయ్, ఎస్సీ సెల్ ముళ్లపాటి అబ్రహం, యూత్ సభ్యులు గత్తం పున్నారావు, తోటమాల రవి, మొదలగు వారు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram